# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 22 | డిసెంబర్ | 2024 | పేజీలు : 21




## ఓటమి గెలుపుకు పునాది

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



5 లో

### తహసిల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని

# వికలాంగుడు ఆత్మహత్యాయత్నం

కోర్ట్ ఆర్డర్ ను ధిక్కరించిన తహసిల్దార్ శివాని పై చర్య తీసుకోవాలి

మోకాసర్టిఫికెట్, పాస్ బుక్ ను ఇవ్వకుండా రెవెన్యూ సిబ్బంది జాప్యం

నాకు ప్రభుత్వం,అధికారులు న్యాయం చేయకుంటే చావే శరణ్యం

కుమ్మరికుంట్ల బాధితుడు ఐనాల ఓంశంకర్

2 లో





### అనుమతులకు

# ఆమడ దూరం!

నర్సంపేట, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట మండలంలో ఏకైక ఏజెన్సీ గ్రామమైన రాజుపేటలో అక్రమ నిర్మాణాల పర్వం యథేచ్ఛగా కొనసాగుతోంది. 1/70 పీసా యాక్ట్ వర్తించే భూములు రియాల్టర్ ల ధనదాహానికి క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి. ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేక నిబంధనలు ఉన్నప్పటికీ అధికారుల చేతివాటం కారణంగా నిబంధనలకు తూట్లు పడుతున్నాయి. వెరసి అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవించాల్సిన ప్రాంతం నేడు అక్రమ ఇండ్ల నిర్మాణాలకు అనువుగా మారింది. పీసా చట్టం మిగతా 2లో..

- ఇష్టారాజ్యంగా అక్రమ ఇండ్ల నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాలకు అధికారుల అండదండ.?
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెంచర్లు
- ఏజెన్సీ ఏరియాలో రియల్టర్ల రుబాబు
- గతంలో కలెక్టర్ చెప్పినా చర్యలకు జంకుతున్న జీపీ అధికారులు
- కొద్దికొద్దిగా కనుమరుగవుతున్న అటవీ భూములు

### అధికారుల నిర్లక్ష్యం

# అన్నదాతకు శాపం

- ప్రాథమిక సహకార సంఘంలో గోల్ మాల్
- ఒకరి పేరు పై మరొకరికి క్రాప్ లోన్
- రుణమాఫీ కాక లబోదిబోమన్న బాధితుడు
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రైతు

2 లో



### వీధి కుక్కల దాడిలో యువకునికి గాయాలు

వీదుల్లో కుక్కల సంచారంతో

భయాందోళన చెందుతున్న ప్రజలు

పట్టించుకోని అధికారులు

4 లో



# అనుమతులకు ఆమడ దూరం..!



మొదటి పేజీ తరువాయి..

అమలులో ఉన్న రాజుపేట గ్రామంలో వారసత్వంగా వస్తున్న భూములను వారి కింది తరాలు కేవలం అనుభవించాలని మాత్రమే చట్టం చెబుతోన్న సంగతి తెలిసిందే. అయితే గడచిన కొన్నేళ్లుగా ఇక్కడ భూముల క్రయవిక్రయాలు పెద్దఎత్తున జరపడం పరిపాటిగా మారింది. దీనికి తోడు జాతీయ రహదారి 365 రాజు పేట ఏజెన్సీ భూముల మధ్య నుంచి వెళ్తుండడంతో అక్రమార్కుల కన్ను ఈ భూములపై పడింది. గతంలో జిల్లా కలెక్టర్ ఇక్కడ నిర్మాణాలు చెయ్యకూడదని చెప్పినా ఫలితం లేకుండా పోయింది. అధికారుల అండదండలతో గడచిన రెండు, మూడు ఏండ్లలోనే దాదాపు 25 నుంచి 30 ఇండ్ల నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయి. మరోవైపు రోడ్డుకు ఇరువైపులా పోటీపడి మరీ షాపింగ్ కాంప్లెక్స్లు, పెద్ద పెద్ద ఇండ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. కలెక్టర్ చెప్పినా కూడా అక్రమంగా వెలసిన ఇండ్ల నిర్మాణాలకు ఇంటి నంబర్లు కేటాయిస్తుండటం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. దీన్ని ఆసరాగా చేసుకుని మరికొన్ని ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోస్తూ అక్రమ నిర్మాణాల ఏర్పాట్లు విచ్చలవిడిగా చేస్తుండటం గమనార్హం.

## రాజుపేట గ్రామ నేపథ్యం...

వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామం ఏజెన్సీ పరిధిలో ఉంది. చుట్టూ మైదాన ప్రాంతం ఎక్కువగా ఉన్నప్పటికీ ఏజెన్సీ పరిధిలోకి వెళ్లడంపై భిన్న వాదనలు ఉన్నప్పటికీ 1/70 పీసా యాక్ట్ నిబంధనలు ప్రభుత్వం అమలు చేస్తూ వస్తోంది. నర్సంపేట మండలంలో ఏకైక ఏజెన్సీ గ్రామం కావడంతో గిరిజనులకు పెద్ద పీట వేస్తూ వస్తున్నారు. ఇక్కడ భూముల క్రయవిక్రయాలపై నిషేధం అమలులో ఉంది. వారసత్వంగా వస్తున్న భూములపై హక్కులు కలిగి ఉండటం తప్ప విక్రయాలు చెల్లవని చట్టం చెబుతోంది. 2011 జనగణన ప్రకారం రాజుపేటలో 588 ఇండ్లు ఉన్నాయి. 2168 జనాభాతో 974 హెక్టార్లలో అనగా దాదాపు 2వేల ఎకరాల్లో గ్రామం విస్తరించి ఉంది. షెడ్యూల్ తెగలకు చెంది 1421 మంది ఉండగా, షెడ్యూల్ కులాలు 178 మంది, మిగతా సంఖ్యలో ఇతరులు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మొత్తంగా గ్రామంలో మగవారి సంఖ్య 1051, మహిళల సంఖ్య 1117 ఉన్నట్లు నివేదిక వెల్లడిస్తోంది. గడచిన పదేళ్లలో గ్రామంలో ఇండ్ల సంఖ్య పెరుగుతూ వస్తోంది. గతంలో కన్నా ప్రస్తుతం దాదాపు 200 పైగా ఇండ్ల నిర్మాణం జరిగినట్లు తెలుస్తోంది. మొత్తంగా ప్రస్తుతం 650కి పైగా ఇండ్ల నిర్మాణం ఉన్నట్లు క్షేత్ర స్థాయిలో గమనిస్తే స్పష్టం అవుతోంది. వీటిలో మెజార్టీగా అక్రమ నిర్మాణాలు జూఉన్నట్లు సమాచారం.

## అనుమతులకు ఆమడ దూరంలో ..!

నర్సంపేట పట్టణ శివారు కమలాపురం గ్రామం క్రాస్ రోడ్ దగ్గర నుండి రాజుపేట గ్రామ శివారు మొదలవుతోంది. మండలంలోనే ఏకైక ఏజెన్సీ గ్రామమైన రాజుపేట గత కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలకు నిలయంగా మారింది. ఒకప్పుడు పంటలతో కళకళలాడిన భూములు నేడు అక్రమ నిర్మాణాలతో కళకళలాడుతున్నాయి. శివారు ప్రాంతాల్లోనే దాదాపు 20నుంచి 30 ఇండ్ల నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ప్రస్తుతం కొన్ని నిర్మాణ దశలో ఉండగా, మరికొన్ని ముగ్గులు పోసి నిర్మాణానికి సిద్ధం అయ్యాయి. వాస్తవానికి ఏజెన్సీ ప్రాంతంలో ఏండ్లుగా అక్కడే స్థిర నివాసం ఉన్నవారికి తప్ప ఎవరికీ నూతన కట్టడాలకు అనుమతి లేదు. కానీ రోడ్డుకు ఇరువైపులా పోటీపడి మరీ షాపింగ్ కాంపై క్స్లు, పెద్దపెద్ద ఇండ్ల నిర్మాణాలు యథేచ్ఛగా చేపడుతున్నారు.

## అనుమతి తీసుకునే అవసరం లేదా..!

రాజుపేట గ్రామంలో అక్రమంగా ఏర్పడుతున్న ఇండ్ల నిర్మాణాలకు వాస్తవానికి గ్రామ పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంది. ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే గ్రామ సెక్రటరీ సంబంధిత దరఖాస్తును పీసా చట్టం నిబంధనల ప్రకారం ఉందా లేదా అని చెక్ చేయాల్సి ఉంటుంది. దరఖాస్తుదారుడు ఏజెన్సీ ప్రాంతమైన రాజుపేటలో ఏండ్లుగా అక్కడే స్థిర నివాసం ఉన్నట్లు ఆధారాలు చూపెడితే సదరు వ్యక్తి ఇంటికి అనుమతి ఇవ్వాలి ఉంటుంది. ఇదిలా ఉండగా గడచిన మూడు, నాలుగు ఏండ్లలో అనుమతి కోసం దరఖాస్తు పెట్టుకున్న వారిలో ఏ ఒక్కరికీ ఇంటి నిర్మాణ అనుమతి ఇవ్వలేదని జీపీ కార్యదర్శి స్పష్టం చేస్తున్నారు. అయినప్పటికీ రాజుపేట గ్రామ శివారులో 25కి పైగా ఇండ్ల నిర్మాణం పూర్తి కావడం గమనార్హం.

## చూసీచూడనట్లు అధికారగణం..!

రాజుపేట గ్రామంలో అక్రమంగా వెలుస్తున్న నిర్మాణాలపై కనీస చర్యలకు అధికారగణం సాహసించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇంటి నిర్మాణ అనుమతులు రావు అని తెలిసినా యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్న సదరు వ్యక్తులపై ఉదాసీనతకు కారణమేంటో తెలియక గ్రామస్తులు తలలు పట్టుకుంటున్నారు. అనుమతి లేకుండా చిన్న గోడల నిర్మాణం చేపడితే ఆఘమేఘాల మీద కూల్చేసే రెవెన్యూ సిబ్బంది, రాజుపేట గ్రామంలో ఇంత అన్యాయం జరుగుతున్నా పట్టించుకోకపోవడం విమర్శలకు కారణమవుతోంది. అక్రమ నిర్మాణం చేపట్టినట్లు గుర్తించినప్పుడు మొదటగా నోటీసు ఇవ్వాల్సి ఉంది. మూడు రోజుల గడువులో వివరణ ఇవ్వాల్సి ఉంటుంది.



ఎలాంటి సంజాయిషీ లేని పక్షంలో మరొక నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని నిబంధనలు చెబుతున్నాయి. మొత్తంగా మూడు నోటీసులు ఇచ్చినా స్పందించని క్రమంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసే అధికారం గ్రామ పంచాయతీకి ఉంటుంది. కానీ ఇలాంటి చర్యలను జీపీ సిబ్బంది తీసుకోకపోవడంతో మరికొందరు అక్రమ కట్టడాలు కట్టడానికి ప్రధాన కారణంగా మారింది. అయితే పెద్ద మొత్తంలో నగదు చేతులు మారడం కూడా అక్రమ కట్టడాల సంఖ్య పెరగడానికి కారణమని చర్చ జరుగుతోంది.

## అక్రమ నిర్మాణాలకు ఇంటినంబర్లు..?

నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామంలో అక్రమంగా నిర్మించిన ఇండ్లకు అనుమతి లేకున్నా ఇంటి నంబర్ల కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. జీపీ అనుమతి లేకుండా కట్టిన నిర్మాణాలకు ఇంటి నంబర్లు, కరెంట్ కనెక్షన్ ఇస్తుండటం గ్రామస్తులను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే గిరిజనేతరులు సైతం ఏజెన్సీ భూములు కొనడానికి పోటీ పడుతున్నారు. తక్కువ సమయంలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని గ్రామ పంచాయతీ నుండి దర్జాగా ఇంటి నంబర్లు తీసుకుంటున్నారు. అనంతరం ఇంటి నెంబర్ సహాయంతో అవలీలగా కరెంట్ కనెక్షన్ ని సైతం పొందుతున్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం ఇంటి నంబర్లు: జీపీ కార్యదర్శి సాయి

రాజుపేట గ్రామ శివారులో అక్రమంగా ఇండ్ల నిర్మాణం చేపడుతున్న విషయం వాస్తవమే. ఇంటి నిర్మాణం కోసం కొందరు గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేస్తున్నారు. సరైన ఆధారాలు ఇవ్వకపోవడంతో అనుమతులను తిరస్కరిస్తున్నాము. గడచిన మూడు, నాలుగు ఏండ్లలో ఏ ఇంటికీ అనుమతి ఇవ్వలేదు. అయితే ఇల్లు పూర్తి అయిన వాళ్ళు ఇంటి నెంబర్ కోసం సంప్రదిస్తున్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం ఇంటి పన్ను వసూలు చేయాల్సి ఉంటుంది. దీని కోసమే టెంపరరీ ఇంటి నంబర్లను కేటాయిస్తున్నాము. ఇంటి పన్ను వసూలు చేసి గ్రామ అభివృద్ధికి ఖర్చు పెడుతున్నాము. రాజుపేట గ్రామ అభివృద్ధి కోసం ఇంటి పన్ను వసూలు చేస్తున్నామన్న సాకుతో అధికారులు ఇంటి నెంబర్లు ఇవ్వడం విమర్శలకు కారణమవుతోంది. ఈ నేపథ్యంలో ఏజెన్సీ భూముల వ్యాపారం చేస్తున్న రియల్టర్లు అధికారుల సహాయంతో కోట్లు గడిస్తూ అభివృద్ధి చెందుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### తహసిల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని

# వికలాంగుడు ఆత్మహత్యాయత్నం



దంతాలపల్లి డిసెంబర్21 మండలం (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన ఐనాల ఓం శంకర్ అనే వికలాంగుడు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు, తన2 ఏకరముల భూమి ని బదిలీ అయిన తాసిల్దార్ శివాని డబ్బులకు ఆశపడి లంచం తీసుకొని కోర్టు వివాదంలో ఉన్న భూమిని,వేరే వ్యక్తుల పేరుపై పట్టా చేయడంతో దిక్కుతోచని అవికలాంగుడు వీల్ చైర్ పై తాహసిల్దార్ కార్యాలయం ఎదుట కు వచ్చి: తాహసిల్దార్ చంద్ర రాజేశ్వర్ ఎదుట బోరున విలపించాడు నా రెండు కాళ్లు పనిచేయక దిక్కులేని నాకు ఇలాంటి అన్యాయం చేసిన తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది మరియు పాత తహసిల్దార్ శివానిలపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమ పట్టా చేసినా పట్టాను ఆపాలని మొరపెట్టుకున్నాడు, ఆ క్రమంలోనే ఆవేశానికి లోనై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు అక్కడ ఉన్నటువంటి వ్యక్తులు పోలీసులు ఆపడంతో ఆగి తన ఆవేదనను ప్రజలకు తెలియజేస్తూ బోరున విలపించాడు నాలాంటి పరిస్థితి మరి ఎవరికి రా వద్దని నాకు చావే శరణ్యం అని బాధితుడు వాపోయాడు నా భూమి పైకి అక్రమంగా వస్తు నన్ను కొట్టడానికి చంపడానికి కర్రలను తీసుకొని వస్తున్నారని పలుమార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు కూడా పట్టించుకోవడంలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశాడు నా భూమిని నాగమల్లి తిరిగి వచ్చేవరకు ఆ భూమిని వారు సేద్యం చేయకుండా ఆపి ఆ పట్టణం కూడా వెంటనే రద్దు చేయాలని సంబంధిత ఆ పట్టా చేసిన అధికారులు తాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరారు.

# అధికారుల నిర్లక్ష్యం.. అన్నదాతకు శాపం

రేగొండ,డిసెంబర్ 21,మేజర్ న్యూస్ (సూర్య): మండల ప్రాథమిక సహకార సంఘంలో అధికారుల నిర్లక్ష్యం వలన గోల్ మాల్ జరిగి అన్నదాతకు శాపంగా మారింది. అధికారులు ఒకరి పేరిట మరొకరికి క్రాప్ లోన్ మంజూరు చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని రాయపల్లి గ్రామానికి చెందిన దాట్ల భద్రయ్య పరకాల ఎస్బిఐ బ్యాంకులో వ్యవసాయ రుణం తీసుకున్నాడు. కాగా ఈ ఏడాది రుణమాఫీలో తన అప్పు మాఫీ అవుతుందని ఆశ పడ్డాడు. కానీ బ్యాంకుకు వెళ్లి చూడగా భద్రయ్య పేరు మీద రెండు లక్షల అరవై వేల రూపాయలు అప్పు తీసుకున్నట్లు ఉండడంతో బాధితుడు లబోదిబోమన్నాడు. తాను అంత అప్పు తీసుకోలేదని ఏదో తప్పిదం జరిగిందని బ్యాంక్ అధికారులను నిలదీశాడు. వివరాలు పరిశీలించిన బ్యాంక్ అధికారులు రేగొండ ప్రాథమిక సహకార సంఘం లో అప్పు తీసుకున్నట్లు ఉందని బాధితుడు భద్రయ్యకు తెలిపారు. గత మూడు నెలల క్రితం పిఎసిఎస్ ను, రేగొండ వ్యవసాయ అధికారులను కలిసి విషయం చెప్పినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని బాధితుడు భద్రయ్య రోదిస్తూ తన మనోవేదనను తెలిపాడు. ఈ విషయమై శనివారం భద్రయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి పిఎసిఎస్ కార్యదర్శి జగన్ ను నిలదీశారు. తన పేరుపై ఇంకెవరికో అప్పు ఇప్పించారని, మా అప్పు మొత్తం మీరే తీర్చి, రుణమాఫీ చేపించాలని కార్యదర్శి జగన్ పై మండిపడ్డారు. అనంతరం కార్యదర్శి జగన్ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై పిఎసిఎస్ కార్యదర్శి జగన్ ను వివరణ కోరగా.. ఆన్లైన్ తప్పిదాల వలన రాయపల్లి రైతు దాట్ల భద్రయ్య కు బదులుగా, పెద్దంపల్లి గ్రామానికి చెందిన దాట్ల భద్రయ్య కు ఋణం మంజూరు అయినట్లు చూపిస్తుందని అన్నారు. బాధిత రైతు వద్ద నుండి ఫిర్యాదు తీసుకొని ఉన్నతాధికారులకు పంపించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.





## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జీ.ఎన్.ఆర్

గీసుగొండ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రఘు,మండల యూత్ ప్రధాన కార్యదర్శి పిసాల రాజు ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ను జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డోలె చిన్ని,గద్వాల కిషోర్ రాజ్,శ్రీకాంత్, భూక్యా రాజు నాయక్,శ్రీరాములు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలి

**ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్**

**ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఆహారోత్సవం**





గణపురం డిసెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు పాఠశాల దశ నుండే మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని గణపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ అన్నారు. శనివారం పాఠశాలలో తెలంగాణ ఆహారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వివిధ రకాల వంటలు తయారు చేసుకొని పాఠశాలకు రావడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామిగౌడ్ మాట్లాడుతూ పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల పిల్లలకు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దూడ పాక రజిత, కె కుమారస్వామి, శ్రీధర్ చంద్రమౌళి స్వర్ణలత జితేందర్ సుస్మిత విద్యార్థుల తల్లిదండ్రులు తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమురయ్య మాదిగ**



రేగొండ,డిసెంబర్ 21,మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లికార్జున్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల కొమురయ్య మాదిగ బైక్ ర్యాలీ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం కొమురయ్య మాదిగ మాట్లాడుతూ.. మాదిగ ప్రజానిక భవిష్యత్తు కోసం జనవరి 19వ తేదిన హైదరాబాద్ లో జరగబోయే మాదిగల మహా గర్జన సభను విజయవంతం చేయాలని, సభకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా బైక్ ర్యాలీ చేపట్టనున్నామని తెలిపారు. ఈ మహాగర్జన సభకు యాభై ఎనిమిది దళిత కులాల ప్రజలు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మేకల రవికుమార్, గూడెల్లి సదన్ కుమార్, దాట్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని అంశాలను పరిశీలించి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

**ఆర్థికంగా ఉన్నవారిని,వెనుకబడినవారిని గుర్తించాలి**

**ఎస్సీలది కులాల కొట్లాట కాదు**

**వర్గీకరణలో జనాభా నిష్పత్తి ప్రకారం**

**15 శాతం ఎస్సి రిజర్వేషన్ చేయాలి**

**మాదిగ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు**

**(ఎమ్మార్పీఎస్) - ప్రొఫెసర్ గాదె దయాకర్**



గీసుగొండ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రంలో ఎస్.సి రిజర్వేషన్ వర్గీకరణ 59 కులాల విభజన విధానమని ,ఎస్.సి. లది కులాల కొట్లాట కాదని మాదిగ ఉద్యోగుల సంఘం ఫౌండర్ ప్రెసిడెంట్ (ఎమ్మార్పీఎస్) ప్రొఫెసర్ గాదె దయాకర్ దయాకర్ అన్నారు.జస్టిస్ షమీమ్ అఖ్తర్ సహృదయంతో పరిశీలించి, అవసరం అనుకుంటే చేర్పులు మార్పులు చేసి ఎబిసిడి గ్రూపుల వారిగా జనాభా నిష్పత్తి ప్రకారం 15 శాతం ఎస్.సి రిజర్వేషన్ లను వర్గీకరణ చేసి అన్ని షెడ్యూల్ కులాలకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెస్ మాదిగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం బూర్గుల రామకృష్ణారావు భవన్ లో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ గాదె దయాకర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల ను సామజికంగా ఆర్థికంగా విద్యా పరంగా అభివృద్ధి లో ముందున్న వారిని అన్ని రకాలుగా వెనుక బడిన వారిని కులాలను పరిశీలించాలన్నారు.పరిశోధించి షెడ్యూల్ కులాలు ఏ ఒక్క కులానికి ఉపకులం కాదు అని, ఎవరికీ వారు స్వతంత్రులు,ఎవరి సంప్రదాయం వారికీ ఉంది అదే విదంగా కుల అభివృద్ధి ఉంది అని తెలిపారు.కుల వెనుకబాటు ఉంది,కనుక అభివృద్ధి వెనుక బాటు ను దృష్టిలో పెట్టుకొని ఎబిసిడి గ్రూపులుగా కులాల అల్లికను చేశామన్నారు.షెడ్యూల్ కులాలలోని 59 కులాలు ఏ కులానికి ఉపకులం కాదు అని, ఏ కులానికి ఆ కులంగా కీర్తించ బడుతూ సమాజంలో జీవిస్తూ షెడ్యూల్ కులాల జాబితాలో భారత ప్రభుత్వం తో గుర్తింపు పొందిన కులాలు వారి వారి కులాల పేరుతో కుల ధ్రువీకరణ పత్రాలు పొందుతున్నారని అని అన్నారు.వారి వారి కుల ఆచారం ప్రకారం తెలంగాణ రాష్ట్రం లో జీవిస్తున్న షెడ్యూల్ కులాలు వారి,వారి జనాభా శాతం ప్రకారం 2011 జనాభాను ఆధారం చేసుకొని రిజర్వేషన్ ఫలాలు అన్ని కులాలకు అందించాలనే ఉద్దేశంతో 'తెలంగాణ కాంగ్రెస్ మాదిగ సంఘాల ఐక్య వేదిక తరపున నివేదిక తయారు చేసి, సమర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ. చంద్రశేఖర్,ఎమ్మార్పీఎస్ ఫౌండర్ జనరల్ సెక్రెటరీ దేవని సతీష్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# కాకతీ కదన భేరిని జయప్రదం చేయండి





గణపురం, డిసెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య : కాకతీ కదన భేరిని జయప్రదం చేయాలని సిపిఎస్ రద్దుకు పోరుకు సిద్ధం కావాలని పిలుపునిస్తూ శనివారం గణపురం తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి చేతుల మీదుగా డిసెంబర్ 22న వరంగల్ లో జరగనున్న కాకతీయ కథనభేరి పోస్టర్ ఆవిష్కరించారు. కొత్త పెన్షన్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరుతూ ఈనెల 22 ఆదివారం వరంగల్ లోని ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్ లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే కాకతీ కదన భేరి సభను జయప్రదం చేయాలని సిపిఎస్ ఉద్యోగ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎండి దిల్సాద్ పిలుపనిచ్చారు. శనివారం భూపాలపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ కార్యాలయాల్లో

## సిపిఎస్ రద్దుకు పోరుకు సిద్ధం కావాలి

కాకతీ కదన భేరి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండి దిల్సాద్ మాట్లాడుతూ సిపిఎస్ అనే మహమ్మారి వల్ల హైకోర్టు న్యాయమూర్తులకు 10, వేల నుండి 15 వేల వరకు పెన్షన్ వస్తే రిటైర్మెంట్ అయిన న్యాయమూర్తులు ఎలా బతకాలని ప్రశ్నించారు. అర కొర పెన్షన్ దయనీయమని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని అంటే చిన్న స్థాయి సిపిఎస్ ఉద్యోగి పరిస్థితి రాబోయే రోజుల్లో ఇంకెలా ఉంటుందో ఆలోచించుకోవాలన్నారు. ఇప్పటికే రిటైర్మెంట్ అయిన సిపిఎస్ ఉద్యోగికి 1000, 2000 రూపాయల పెన్షన్ వస్తుందని ఆ మొత్తం ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాల కన్న తక్కువ అన్న విషయం గమనించాలని ఆయన అన్నారు. సిపిఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం ఈనెల 22 ఆదివారం జరిగే కాకతీ కదన భేరి సభని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క సిపిఎస్ ఉద్యోగి కదలి రావాలని ఆయన కోరారు. ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైనదని కోశాధికారి రంగరాజు తెలిపారు. సంఘ సభ్యత్వ నమోదు ప్రారంభించారు. అందరూ ఉద్యోగ ఉపాద్యాయులు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల రెవెన్యూ ఉద్యోగులు డిప్యూటీ తాసిల్దార్ భాస్కర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ దేవేందర్ వెంకటేష్ రఘు రాజు రంజిత్ అశోక్ తిరుపతి స్వప్న సుమతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో టోర్నమెంట్ కు సీఐ సహాయం



గీసుగొండ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య.వచ్చే నెల 8వ తేది నుంచి 11వ తేది వరకు గీసుగొండ హైస్కూల్ లో జరుగనున్న 57వ రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖోఖో ఛాంపియన్ షిప్ నిర్వాహణకు, గీసుకొండ సిఐ మహేందర్ క్రీడాకారుల సౌలభ్యం కొరకు ఆటస్థలంలో రెండు ట్రిప్పర్ల ఎర్రమట్టి పోయించారు. క్రీడామైదానంలో క్రీడాకారులకు ఎలాంటి దెబ్బలు తగులకుండా, వారికి అనుకూలంగా కోర్టులు వేయడానికి ఈ ఎర్రమట్టి ఉపయోగపడుతుందని టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రాంబాబు పేర్కొంటూ, సిఐ మహేందర్ ధన్యవాదాలు తెలిపారు.ఈసందర్భంగా టోర్నమెం ట్ జరుగనున్న క్రీడా మైదానాన్ని స్థానిక నాయకులు వీరగొని రాజ్ కుమార్ సందర్శించి, టోర్నమెంట్ నిర్వహణకు తనవం తు సహకారం కూడా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్య క్రమంలో మాజీ సర్పంచ్ దౌడు బాబు, స్థానిక హైస్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్ పట్టాభి, స్థానిక పెద్దలు మేకల బాబు, కురిమిళ్ల వేణు, దౌడు రాజేష్, యాదగిరి కుమారస్వామి, లక్ష్మణ్ గురుస్వామి,ఐత నర్సయ్య పాల్గొన్నారు.



# వీధి కుక్కల దాడిలో యువకునికి గాయాలు

## వీదుల్లో కుక్కల సంచారంతో భయాందోళన చెందుతున్న ప్రజలు

## పట్టించుకోని అధికారులు



శాయంపేట, డిసెంబర్ 21, ( సూర్య న్యూస్) : శాయంపేట మండల కేంద్రంలో ని ప్రతి వీధిలో కుక్కలు గుంపులు గుంపులుగా స్త్వర విహారం చేస్తుండడంతో ప్రధాన రహదారిలో వెళ్లే పాదచా రులు, ద్విచక్ర వాహనదారులు కుక్కల బెడదతో తరచూ ప్రమా దాల బారిన పడుతున్నారు. శనివారం ఉప్పునూతుల దేవేందర్ ఉదయంవాకింగ్ కి వెళ్లి తిరిగి వస్తుండగా చేనేత సొసైటీ ముందు ఒకేసారిగా 10 కుక్కలు అతనిపై దాడి చేశాయి. అక్కడే ఉన్న స్థానికులు గమనించి కర్రలతో కుక్కలను బాధడంతో అతడిని వదిలి వెళ్ళిపోయాయి. ఈ ఘటనలో దేవేందర్ కుకుడి చేతికి, ఎడమ కాలుకు గాయాలయి తీవ్ర రక్తస్రావం అయింది. స్థానిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సిబ్బంది రేబిస్ వ్యాక్సిన్లు వేశారు. గ్రామంలో ప్రతిరోజు ఎవరో ఒకరు కుక్కల బారిన పడి ప్రమాదానికి గురవుతుండడంతో చిన్నారులు, వృద్ధులు రోడ్లపైకి రావాలంటేనే జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో కుక్కల బెడదను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం



### నగర మేయర్ గుండు సుధారాణి

### మునిసిపల్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

### కమిషనర్ తో కలిసి ప్రీ క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేసిన మేయర్

వరంగల్ ప్రతినిధి డిసెంబర్21 మేజర్ న్యూస్(సూర్య): ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో మున్సిపల్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జే ఏ సి కోశాధికారి స్వర్జన్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రీ క్రిస్మస్ వేడుకలకు కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బల్దియా పరిధి లో 66 డివిజన్ లలో గల చర్చ్ లకు లైటింగ్ శానిటేషన్ సౌకర్యాల కల్పనతో పాటు కనీస మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు.దసరా రంజాన్ పండుగలకు కూడా కార్పొరేషన్ తరపు నుండి ఇది తరహాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని క్రిస్మస్ పండుగ ను ప్రపంచవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేషన్ లోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇటీవల ముఖ్యమంత్రి నగర పర్యటనను విజయవంతం చేశారని అన్నారు.ఇందుకోసం కృషి చేసిన కమిషనర్ అధికారులను మేయర్ ప్రత్యేకం గా అభినందించారు.

**కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే మాట్లాడుతూ**

క్రిస్మస్ పండగ ప్రజలందరి జీవితాల్లో విజయాలు తీసుకురావాలని క్రిస్మస్ వేడుకలలో అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిన



అవసరం ఉందని అన్నారు.పండగ సందర్భం గా ఉద్యోగులకు కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేక్ ను కమిషనర్ మేయర్ సంయుక్తంగా కట్ చేశారు.ఈ సందర్భం గా దైవ సందేశకులు డా. కే.కురియన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు బొట్ల రమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు భాస్కర్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర,డిఎఫ్ఓ శంకర్ లింగం,పిఆర్ఓ ఆయూబ్ అలీ,ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్,డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి,ఎంహెచ్ఓ డా. రాజేష్,డ్రైవర్ల సంఘం అధ్యక్షులు మేకల దేవేంద్ర ప్రసాద్,ప్రధాన కార్యదర్శి నాగుల శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి వరికాల ఆదాం,బొక్క ఎలియా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయడానికే సైన్స్ ఫెయిర్

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### డిఏవి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన కలెక్టర్

గణపురం రూరల్ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య:విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతుందని






జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం గణపురం మండలం చెల్పూర్ కేటిపిపి లోని డి.ఏ.వి పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంబించారు.అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులును పరిశీలించి విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూవిద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుం



దని, విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్లు శాస్త్రజ్ఞానాన్ని ప్రజలకు చేరవేసే ఒక గొప్ప వేదికగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, సాంస్క ృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కేటిపిపి సి.ఈ ప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపల్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కూనూరు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల స్వర్ణోత్సవాలు



జఫర్ గడ్, డిసెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కునూరు గ్రామ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలు వేడుకలను కన్నుల పండుగ అంగరంగ వైభవంగా మొదటి రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, అకునూరు పాఠశాల పూర్వ విద్యార్థి మాజీ



**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ కడియం కావ్య**

**పాఠశాల పూర్వ విద్యార్థి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

**ఏ పాఠశాలకైనా విద్యార్థులే పునాది: ఎంపీ కడియం కావ్య**

**మనకు చదువు నేర్పిన పాఠశాలకు మనము ఏదో ఒకటి చేయాలి**




ఎమ్మెల్యే ఆరూరి రమేష్ లు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలోని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పూర్వ విద్యార్థుల జీవిత విశేషాలతో కూడిన సావనీరు బుక్కును వారు ఆవిష్కరించారు. అనంతరం ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ బాల్యం అంటేనే ఒక మధుర స్మృతి అని అలాంటి బాల్యాన్ని గుర్తు చేసుకునే అవకాశం రావడం అదృష్టమని తెలిపారు. ముందుగా ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఏ పాఠశాల నిలబడాలన్నా విద్యార్థులే పునాది అని తెలిపారు. మనకు చదువు, సంస్కారం, జ్ఞానాన్ని నేర్పిన పాఠశాలకు తిరిగి మనం ఏదో ఒకటి ఇవ్వాలని అన్నారు. అందుకు డబ్బులే ఇవ్వాల్సిన అవసరం లేదని, ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు నెల ఒక రోజు పాఠశాలకు వచ్చి మీ అనుభవాలను విద్యార్థులతో పంచుకోవాలని తెలిపారు. అప్పుడే మీరు విద్యార్థులకు ఇన్స్పిరేషన్ గా నిలుస్తారని పేర్కొన్నారు. ఇంత గొప్పగా పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహించిన కమిటీ సభ్యులకు,



పూర్వ విద్యార్థులకు మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

**మన బడి మన బాధ్యత తో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత: మాజీ ఎమ్మెల్యే ఆరురి రమేష్**

కూనూరు పాఠశాల స్వర్ణోత్సవాలలో పూర్వ విద్యార్థిగా పాల్గొనడం ఆనందంగా ఉందని ఈ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నేర్పిన విద్యాబుద్ధులతో ఉన్నత విద్యను అభ్యసించి కాంట్రాక్టర్ గా జీవితాన్ని కొనసాగించి. ప్రజా ప్రతినిధిగా ఎన్నికై పేద విద్యార్థులకు ఏదైనా సహాయం చేయాలని లక్ష్యంతో ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా నా నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా 45 రోజులపాటు పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం అందిస్తూ మరో రెండు గంటల అదనంగా క్లాసులు నిర్వహించి మంచి రిజల్ట్ రాబట్ట ఎందుకు కృషి చేశానని ఆయన తెలిపారు ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ తమ వంతుల విద్యార్థులకు తోడ్పడు అందించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పూర్వ విద్యార్థుల గుర్తుగా సావనిర్ బుక్కును రూపొందించిన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, గోల్డెన్ జూబ్లీ కమిటీ చైర్మన్ అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, గూడూరు పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు ఆయా గ్రామాల మాజీ ప్రజా పతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి గెలుపుకు పునాది

### వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

జనగామ అర్బన్, డిసెంబర్ 21 ,మేజర్ న్యూస్ సూర్య: పల్లెల నుంచి ప్రపంచస్థాయి క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ టోర్నమెంట్ ను నిర్వహిస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి సీఎం కప్ 2024 ముగింపు, బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున లతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల హబ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు.ఓటమి గెలుపుకు పునాది అని, విద్యార్థులు, యువత సోషల్ మీడియా, ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రయత్నించి ఓడిపోవచ్చేమో కానీ ప్రయత్నించకుండా ఓడిపోకూడదన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని, అప్పుడే మానసికంగా ఉల్లాసంగా, శారీరకంగా దృఢంగా తయారవుతారని తెలిపారు. ప్రథమంగా బాలికలు క్రీడల్లో రాణించాలంటే నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో ఎంతో మంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారని, అందుకోసం ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీఠ వేస్తోందని, అందులో భాగంగానే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఏసియా గేమ్స్, ఒలింపిక్స్ లలో అత్యధిక పథకాలు సాధించేందుకు గ్రామస్థాయిలో ఉత్తమ క్రీడాకారులను గుర్తించి, వారికి అన్ని రకాల వసతులు కల్పించి, శిక్షణ అందించనున్నట్లు వివరించారు.చదువుతో పాటు క్రీడలు కూడా జీవితంలో భాగస్వామ్యం కావాలని, ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సాహించాలని తెలిపారు. విద్యార్థులు,



క్రీడాకారులు ప్రభుత్వం అం దిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, క్రీడల్లో మరింతగా రాణించాలని, అందరికీ ఆదర్శంగా నిలవాలని, తద్వారా రాష్ట్రాన్ని, దేశాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం కప్ – 2024 క్రీడలను అక్టోబర్ నుంచే ప్రారంభించడం జరిగిందని, సీఎం కప్ జ్యోతి ర్యాలీని ప్రదర్శించడం జరిగిందని, ఈ నెల 16 నుంచి 20 వరకు యోగా, పారాలింపిక్ క్రీడలు, తదితర 28 రకాల అన్ని క్రీడలను నిర్వహించామన్నారు. క్రీడల్లో విజేతగా నిలవడం కంటే ముఖ్యంగా పాల్గొనడం ప్రధానమని, దీని ద్వారా ఎంతో నేర్చుకోవచ్చన్నారు. చదువుతో పాటు క్రీడలను కొనసాగించాలని, దీంతో అన్ని ఉద్యోగ పోటీ పరీక్షల్లో కూడా ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని తిమ్మంపేటలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాన్ని నిర్మించ తలపెట్టిన తరుణంలో అందులో భాగంగా స్పోర్ట్స్ ఆడిటోరియం, ఇండోర్, ప్లే గ్రౌండ్ ఉంటుందన్నారు. సీఎం కప్ క్రీడలను విజయవంతం చేసిన జిల్లా యంత్రాంగానికి, పోటీల్లో గెలిచిన జిల్లాస్థాయి క్రీడల విజేతలకు, రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ,ఎంపీ తో కలిసి సీఎం కప్ – 2024 జిల్లాస్థాయి క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలతో పాటు గోల్డ్, సిల్వర్ మెడల్స్, సీఎం కప్ లను అందజేశారు. కార్యక్రమంలో జనగామ ఏసీపీ పార్థసారథి, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, డీఆర్డీఏ వసంత, ప్రజాప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ క్యాంపులు తరుచూ నిర్వహిస్తాం

### రాయపర్తి పి హెచ్ సి డాక్టర్ కె. దివ్య



పరకాల,, డిసెంబర్ 21 ,మేజర్ న్యూస్ సూర్య: మెడికల్ క్యాంపులు తరుచూ నిర్వహిస్తామని రాయపర్తి పి హెచ్ సి డాక్టర్ కె .దివ్య అన్నారు. శనివారం పరకాల పట్టణంలో గల సబ్ జైలులో రాయపర్తి పి హెచ్ సి డాక్టర్ కె .దివ్య ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. సబ్ జైలులో ఉన్న ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు . సబ్ జైలు సూపరింటెండెంట్ ప్రభాకర్ రెడ్డి సహకారంతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ సంపత్, హెల్త్ అసిస్టెంట్ లు వేణుగోపాల్, విద్యాసాగర్ ,ఏఎన్ఎం సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28 నుండి 31 వరకు

# బ్యాంకు సేవలకు అంతరాయం

**ఎపిజివిబి వరంగల్ రీజియన్ సీనియర్ మేనేజర్ కే. వెంకట చారి**



హనుమకొండ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: విభజన ప్రక్రియలో సాంకేతిక సమస్యల వల్ల ఈనెల 28 నుండి 31 వరకు బ్యాంకు సేవలకు అంతరాయం కలుగుతుందని ఎపిజివిబి వరంగల్ రీజియన్ సీనియర్ మేనేజర్ కే. వెంకట చారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ డి ఎఫ్ ఎస్ ద్వారా జారీ చేసిన లేఖ ప్రకారం, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తమ కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య 2025 జనవరి 1 నుండి విభజించనుందని ఎపిజివిబి కి చెందిన 493 శాఖలు తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో విలీనం అవుతాయని తెలిపారు.విభజన ప్రక్రియలో సాంకేతిక సమస్యల వల్ల బ్యాంకింగ్ సేవలు యూపీఐ ఎటిఎం మొబైల్ బ్యాంకింగ్) అందుబాటులో ఉండవని తెలిపారు తాత్కాలిక అంతరాయం ఉంటుందని ఖాతాదారులు ముందుగా మీ లావాదేవీలను ప్రణాళిక చేసుకోవాలని సూచించారు తెలంగాణ ప్రాంతంలోని ఖాతాదారులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని ఏపీజీవీబీ బ్యాంక్ శాఖలు ఇప్పటివరకు ఉన్న స్థానాల్లోనే కొనసాగుతాయని మీ ఖాతా నంబరు మారదని కొత్త అప్లికేషన్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

## మాస్టర్ జీ హై స్కూల్ లో ఘనంగా మ్యాథ్స్ డే

**శరత్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు**



గీసుగొండ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని జాన్ పాక వద్ద ఉన్న మాస్టర్ జీ హైస్కూల్ లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.గణిత శాస్త్ర నిపుణుడు రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గణితంపై విద్యార్థులు వివిధ రకాల మోడళ్లను రూపొందించి ప్రదర్శించారు. అనంతరం ప్రిన్సిపల్ సునీల్ మాట్లాడుతూ భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిన్న వయస్సులోనే గొప్ప గొప్ప సిద్ధాంతాలను కనుగొని దేశ విదేశాలలో భారత ఖ్యాతిని నిలిపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ప్రవీణ్,సనా, హేమలత,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.కాగా మాస్టర్ జీ హై స్కూల్ సౌజన్యంతో హై స్కూల్ ప్రాంగణంలో శరత్ మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు.విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, కళ్లద్దాలు అందచేశారు కొంతమందికి కంటి శస్త్ర చికిత్స అవసరంగా గుర్తించారు.






## ఎల్ఐసి భీమా గ్రామంగా

# ధర్మారావుపేట ఎంపిక

గణపురం రూరల్, డిసెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ధర్మారావుపేట గ్రామాన్ని ఎల్ఐసి భీమాగ్రా మంగా ఎం పికయింది. గణపురం మండల కేంద్రానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ అంకం బాలకృష్ణ, డివో రామదీపక్ ఆధ్వర్యంలో భీమా గ్రామంగా ఎంపికైన సందర్భంగా రూ.75 వేల చెక్కును ములుగు బ్రాంచ్ మేనేజర్ యాదగిరి బాబు ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో భాస్కర్ సూచనతో ధర్మారావుపేట పంచాయతీ కార్యదర్శి షఫీ కి గ్రామ అభివృద్ధి కోసం చెక్కును అందజేసినట్లు తెలిపారు. భీమా గ్రామం కోసం సహకరించిన మాజీ సర్పంచ్ విజేందర్, ఎంఈఓ ఊరుకొండ ఉప్పలయ్య, ఉపాధ్యాయులు తిప్పని కృష్ణమూర్తి శామంతుల వీరయ్య కు గ్రామ ప్రజలు సహకరించినట్లు తెలిపారు.

# పిల్లలే ఉపాధ్యాయులుగా మారిన వేళ



నర్సంపేట, డిసెంబరు 21,మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం చాలా ఘనంగా నిర్వహించారు పాఠశాల యాజమాన్యం. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యను బోధించారు, గా డీ.ఈ.ఓ. గా టి. గణేష్, ఎం .ఈ. ఓ. గా ఎం.సాయి మనోజ్, సి ఆర్ పి గా డి. సిద్ధార్థ,కరస్పాండెంట్ గా ఎం. సింధు, చైర్మన్ గా కే. రిత్విక్ చంద్ర ,ప్రిన్సిపాల్ గా ఎన్.లక్ష్మిశ్రావ్య, లు మారి అందరినీ ఆకర్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులందరూ వారి అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు .అనంతరం పాఠశాల చైర్మన్ రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజంలో బాధ్యత మరియు గౌరవంతో కూడుకున్న వృత్తి అని తెలిపి ప్రతి ఒక్క విద్యార్థి ఉపాధ్యాయుల పట్ల చాలా గౌరవంతో, మరియు క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి అత్యంత ప్రతిభ కనబరిచి పాఠాలు బోధించిన వారందరిని అభినందించారు. అనంతరం అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ చైర్మన్ రమేష్ మరియు ప్రిన్సిపాల్ నవిత బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



గణపురం డిసెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల గణిత అధ్యాపకులు రాంబాబు, రమేష్, సదానందం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు దేసు సతీష్ కుమార్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామానుజన్ గణితంలో ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రపంచానికి అందించిన ప్రతిభ గల వ్యక్తని కొనియాడారు. అతి చిన్న వయసులో ఫిరో ఆఫ్ ది రాయల్ సొసైటీ, ఫెలో ఆఫ్ ది ట్రినిటీ బిరుదులను పొందాడన్నారు. విద్యార్థులు గణితంలో మంచి నైపుణ్యం సాధించేలా కృషి చేయాలని సూచించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు గణిత ఆకృతులలో వేసిన రంగవల్లులు అలరించారు. అనంతరం విద్యార్థులకు గణిత క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, శ్రీనివాస్, దేవేందర్, సత్యనారాయణ, ముస్తాఖ్, హేమలత, పీడి సరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని ధర్నా



చిట్యాల, డిసెంబర్ 21 మేజర్ న్యూస్: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం హోంశాఖ మంత్రి పదవిలో ఉండి అంబేద్కర్ ను అవహేళన చేస్తూ మాట్లాడడం సిగ్గు చేటన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో రూపొందించిన ప్రకారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుల మతాలకు అతీతంగా అందరూ పదవులను చేపట్టారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి పదవి నుంచి అమిత్ షా ను తొలగించే వరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజ్, మాసు రమేష్, నేరేళ్ల సమయ్య, పాముకుంట్ల చందర్ గుర్రపు తిరుపతి గడ్డం సదానందం, కొల్లూరి అశోక్, దూడపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

**కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**



గణపురం డిసెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులచే వ్యాసరచన పోటీలు, రామానుజన్ చిత్రపటాలు,ముగ్గుల పోటీలు, కళా నైపుణ్యం పై కార్యక్రమాలు నిర్వహించారు.గణిత శాస్త్రంలో పాటించవలసిన మెళుకువలు గణిత శాస్త్రాన్ని ఒక పాట రూప కంగా మలుచుకుంటే గణిత శాస్త్రం నేర్చుకోవడానికి ఎంతో సులభంగా ఉం టుందని గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పిఈటి, విద్యార్థులు పాల్గొన్నారు.



# మినీ క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్లకు దుస్తుల పంపిణీ చేసిన నాయిని



## ప్రజా భవన్ లో పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, సామరస్య విలువలను కలిగి ఉండాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వ మానవ సమానత్వం శాంతి, సహనం, ప్రేమ, కరుణ సందేశం అందించి ఆచరించిన క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని క్రైస్తవ సోదరులకు సూచించారు.క్రిస్టమస్ పండుగను ను పురస్కరించుకొని ప్రజాభవన్ లో పాస్టర్లకు దుస్తులు పంపిణి చేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఏ రకమైన మత విద్వేషాలు, కొట్లాటలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని, మతాలను సమానంగా గౌరవించినప్పుడే ఇది సాధ్యమవుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం, అన్ని పండుగలకు సమాన గుర్తింపు లభించాలన్నదే తమ అభిమతమన్నారు.దేవుడి కృప వలన ప్రజలందరూ సుఖసంతోశంగా ఉండాలని ప్రతి ఒక్కరు ఎంతో పవిత్రంగా భావించే క్రిస్టమస్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అన్నారు.

ఆ క్రీస్తు దీవేనలు ఎల్లపుడు మనతో ఉండాలని మీ ఇంట ఆనందాలు నిండాలని కోరుకొంటూ మరొకసారి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్.సి. డిపార్టుమెంటు కార్యదర్శి ఎం.పి. ఆనంద్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.వి. రాజు, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి. రామకృష్ణ, జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్కుమార్, నాయకులు హన్మకొండ కాలబ్, బిషప్ లు డాక్టర్ జోహన్ మార్కండయ్య, డాక్టర్ నిరంజన్ బాబు, డాక్టర్ ఐజాగ్, డాక్టర్ కొర్విన్ తదితరులు పాల్గొన్నారు.

# శారదా విద్యాలయంలో గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు

## క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం ప్రిన్సిపాల్ సత్యనారాయణ

పరకాల రూరల్ డిసెంబర్ 21 మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రం లోని ప్రముఖ శారద విద్యాలయంలో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ముందస్తుగా గణితశాస్త్ర దినోత్సవాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన గణితశాస్త్ర, మాడల్స్, ప్రాజెక్టులు ఉపాధ్యాయులను ఆలోచింపజేశాయి. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీని నిర్వహించారు. పోటీలో గెలుపొందిన జట్లకు పాఠశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ సత్యనారాయణ నేటి సమాజంలో గణిత శాస్త్రం యొక్క అవశ్యకతను వివరించారు. ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజం ను ఆదర్శంగా తీసుకొని



ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. మేధస్సుకు పదును పెట్టి సమాజంలోని అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నిరోష, సుజని, శ్రీనివాస్, సుజాత, స్రవంతి, రజని, రజిత తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



తరిగొప్పుల డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): భారతదేశానికి గణితం లో సుదీర్ఘమైన ప్రస్తావన ఉందని మనం దీన్ని ప్రోత్సహించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ అన్నారు డిసెంబర్ 22న జాతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ గణితంలో ఎవరు చేయలేని కృషి గురించి నేటి తరాలకి అవగాహన కల్పించి మనదేశంలో గణిత శాస్త్ర అధ్యయనానికి అదనపు ప్రోత్సాహాన్ని అందిస్తూ విద్యార్థులలోని తమ నైపుణ్యాలని మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచిస్తూ జీవితంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎవరిమీద ఆధారపడకుండా తామే సమస్యలను పరిష్కారం మార్గం చూపేలాగా విద్యార్థులు తయారు కావాలని వారు తెలిపారు దీనిలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థుల చేత గణిత కృత్యాలు పాటలు నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ జోసఫ్ బేబీ యూసఫ్ పాషా చిరంజీవులు పద్మ అమర్నాథ్ శ్రీనివాస్ అనిత శ్రీనివాస్ సుల్తానా కవిత రవి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న కలెక్టర్



తరిగొప్పుల డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామీణ స్థాయిలో క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే 2024 సీఎం కప్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు జనగామ కలెక్టర్ రిజ్వాన్ పాషా అన్నారు గ్రామ స్థాయిలో నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయిలో పాల్గొని తరిగొప్పుల మండలంలోని క్రీడాకారులు జిల్లా కబడ్డీ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలువగా వారికి శనివారం రోజున కలెక్టర్ బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పిఈటి బత్తుల మాధవి క్రీడాకారులు శైలేందర్ లోకేష్ వినయ్ అనిల్ కుమార్ హరీష్ రిషికేష్ ఈశ్వర్ చందు తదితరులు పాల్గొన్నారు తరిగొప్పుల మండలాన్ని జిల్లాస్థాయి కబడ్డీ పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచినందుకు మండల ప్రజలు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయిలో కూడా పాల్గొని మన మండలాన్ని ముందు వరుసలో ఉండేలాగా క్రీడాకారులు తయారు కావాలని తరిగొప్పుల మండల ప్రజలు తెలిపారు.

# క్రిస్టియన్లపై బీజేపీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతుంది

**యేసు ప్రభు దీవెనల వల్లనే నేను ఎంపీని అయ్యాను**

**ప్రేమ పూర్వక వాతావరణంలో క్రిస్మస్ వేడుకలుండాలి**

**అమిత్ షా అంబేద్కర్ ను అవమానించడం సిగ్గుచేటు**

**వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 21,మేజర్ న్యూస్(సూర్య): ప్రేమ పూర్వక వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్ర పరిధిలోని శివునిపల్లి గ్రామంలో శనివారం అధికారికంగా నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎంపీ మాట్లాడుతూ నియోజకవర్గ



ప్రజల ఆశీర్వాదం, ఆ ప్రభు దీవెనలతోనే ఎంపీగా ప్రజల ముందు ఉన్నానని అన్నారు. అందరి ఆశీర్వాదం తనపై ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు. దేశంలో క్రిస్టియన్లపై బీజేపీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. మణిపూర్ మైనారిటీలపై జరుగుతున్న దాడులుపై కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు, మహిళలు అని చూడకుండా దాడులకు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఉండే క్రిస్టియన్లపై దాడులు చేస్తున్నారని, దేశంలో ఎక్కడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవద్దని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరికి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని స్పష్టం చేశారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ అవమానించడం సిగ్గు చేటన్నారు. మన జీవితాలను నాశనం చేసే అధికారం ఎవరికీ లేదన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం తనకు సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో డిఎస్ వెంకన్న,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,జిల్లా మైనారిటీ శాఖ అధికారి రవీందర్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, పాస్టర్లు బాలస్వామి, దేవవరం,క్రిస్టియన్ మతపెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**నగర మేయర్ గుండు సుధారాణి**



వరంగల్ ప్రతినిధి డిసెంబర్21 మేజర్ న్యూస్(సూర్య): లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివార మేయర్ ఛాంబర్స్ లో ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల అధికారులతో ఆయా విభాగాల లక్ష్యాల ప్రగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా మేయర్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని సమీక్షిస్తూ 70 వేల పైచిలుకు దరఖాస్తులలో 12వేల దరఖాస్తులు మాత్రమే పరిశీలించడం జరిగింద న్నారు. రెవెన్యూ,ఇరిగేషన్ శాఖల అధికారుల సమన్వయ లోపం వల్ల అనుకున్నంత స్థాయిలో దరఖాస్తుల పరిష్కరణ జరగడం లేదని సూచించారు,టౌన్ ప్లానింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ దరఖాస్తుల పరిష్కారం వేగవంతంగా చేపట్టే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ను రిక్వెస్ట్ చేయాలని సిటీ ప్లానర్ ను ఆదేశించారు. అదేవిధంగా హెల్ప్ డెస్క్ వద్ద ప్రతిరోజు వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులకు తెలియజేయు విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.బల్దియా ఆధ్వర్యంలో పలు పథకాల కింద కొనసాగుతున్న,చేపట్టబోయే పనుల వివరాలను గురించి సమీక్షించి కొనసాగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ఇంకను ప్రారంభం కాని పనులను తక్షణమే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలని, మురికి కాల్వలలో పూడికలను చెత్తను తొలగించడంతో పాటు ప్రతిరోజు స్వచ్ఛ ఆటోల ద్వారా తడి పొడి చెత్త సేకరించేలా పారిశుద్ధ్య అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ సమీక్షలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఇంచార్జ్ సిపి రవీందర్ రాడ్కర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్,ఈ ఈలు శ్రీనివాస్, మహేందర్, ఐటీ మేనేజర్ రమేష్,డి ఈ లు ఏసీపీలు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో

# ఉత్తమ ప్రతిభ కనబర్చాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: ముఖ్యమంత్రి కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పేర్కొన్నారు. శనివారం వరంగల్ ఓ సిటీ స్టేడియం లో జరిగిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు మెడల్స్ , ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సీఎం కప్ 2024 సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ, 10 నుండి 12 తేదీల్లో మండల, మున్సిపల్ స్థాయిల్లో, 17 నుండి 21 వరకు జిల్లా స్థాయిల్లో క్రీడలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. 6 వేల మంది క్రీడాకారులు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో 31 ఈవెంట్లలో పాల్గొని, జిల్లా స్థాయిలో గెపుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో జిల్లా స్థాయిలో వరంగల్ జిల్లా నుండి గెలుపొందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకు అధిక బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ నెల 27న రాష్ట్ర స్థాయి ఖో ఖో వరంగల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు, స్పోరట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఖో ఖో క్రీడలో పాల్గొనే క్రీడాకారుల ప్రదర్శనను ప్రతి సంవత్సరం అసెస్మెంట్ చేస్తారని, స్టాండరడ్స్ కు తగ్గట్టుగా ప్రతిభా కనబరచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకిత భావం కలిగి ఉంటే



క్రీడల్లో రాణిస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. ఓడిన వారు నిరుత్సాహ పడకుండా మరోసారి క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. ఖో ఖో కబడ్డీ వాలీబాల్ ఫుట్బాల్ హ్యాండ్ బాల్ నెట్ బాల్ బేస్ బాల్ బాస్కెట్బాల్ తదితర క్రీడాంశాలలో జిల్లా స్థాయిలో మహిళా పురుషుల విభాగాలలో గెలుపొందిన క్రీడాకారులకు కలెక్టర్ బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాస్ యాదవ్ జిల్లా అధ్యక్షులు వెంకటరమణ కార్యదర్శి ధనరాజ్ పుశు, పీఈటీలు, కోచ్ లు క్రీడాకారులు, అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ హరిలాల్, పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పి.ఈ.టీ.లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు

### 16వ డివిజన్ అధ్యక్షులు - దుపాకి సంతోష్

గీసుగొండ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య)బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క పేద కుటుంబానికీ ఇల్లు అందలేదని, కేవలం కాంగ్రెస్ పాలనలోనే నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెపిస్తామని కాంగ్రెస్ పార్టీ 16వ డివిజన్ అధ్యక్షులు దుపాకి సంతోష్ అన్నారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలమేరకు శనివారం గరీబ్ నగర్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దుపాకి సంతోష్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేపి స్తామన్నారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ జనాలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.ఇల్లు రాలేదని ఏ ఒక్క పేద కుటుంబం ఆందోళన చెందకుండా వారికి న్యాయం చేయడానికి కార్యకర్తలు,నాయకులు అండగా ఉంటారని తెలిపారు.గ్రామ అధ్యక్షులు దాసారపు సారన్న, గుర్రం వెంకంటేశ్వర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెక్క లక్ష్మీ- రమేష్ పరిపూర్ణ చారీ, ఆవునూరి యాకయ్య పోతునూరి మౌనిక ,గోవిందు ప్రతాప్, శివరాత్రి పెద్ద వెంకన్న




,ఎడాకుల మోహన్ రెడ్డి .మార్తా రాజశేఖర్ మార్తా కృష్ణ .చింత రమేష్, అక్రమ్, అయిత అశోక్ జన్ను పండు తదితరులు,పాల్గొన్నారు.




## కుమార స్వామికి పలువురి అభినందనలు

గణపురం రూరల్ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ కె టి పి పి స్టేజ్ 1 బాయిలర్ మెంటనేన్స్ లో ఆర్టిసన్ గా విధులు నిర్వర్తిస్తున్న ఇనగాల కుమారస్వామి ఇటీవల ఢిల్లీలో అవార్డు అందుకోగా శనివారం డి ఈ చంద్ర మోహన్ ఆధ్వర్యంలో కుమారస్వామి కి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సహచర జెపిఏలు ఆర్టీజన్ కార్మికులు డివిజనల్ ఇంజనీర్స్ అసిస్టెన్సీ ఇంజనర్స్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏడిఈ లు రాముర్తి.దయాకర్ . ఆనంద్ అనిల్ ఎఈ లు సుమన్ శ్రీధర్ .నరేష్ సాగర్ .శ్రవణ్ . సౌమ్య స్రవంతి రజిత లు పాల్గొన్నారు.

# 5వ బెటాలియన్ లో ప్రపంచ ధ్యాన దినోత్సవం



గోవిందరావుపేట, డిసెంబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య): ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని చల్వాయిలో గల 5వ బెటాలియన్ లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇన్చార్జ్ కమాండెంట్ కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానసిక ప్రశాంతత, ఆత్మ నిమగ్నత, ఆధ్యాత్మిక ఉనికి కోసం ధ్యానం ప్రాధాన్యతను ఉద్ఘాటించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ సందర్భంగా నిపుణుల ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వారి చేత మేధోశక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ధ్యాన పద్ధతుల గురించి వివరణాత్మక శిక్షణలు అందించబడతాయి. ధ్యానం మానసిక శాంతి కోసం కాకుండా శారీరక ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరమని నిపుణులు వివరించారు. రోజువారీ జీవితంలో ధ్యానాన్ని అనుసరించడం ద్వారా ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గుతాయని పరిశోధనలు కూడా వెల్లడించాయి. ఈ కార్యక్రమం ద్వారా ధ్యానం సాధన ద్వారా వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా సామాజికంగా కూడా మానవ జీవితాన్ని మెరుగుపర్చవచ్చని సందేశం అందించబడింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ -అనిల్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు- కార్తీక్,శ్రీనివాసులు, అన్నయ్యమరియు ఇతర బెటాలియన్ సిబ్బంది పాల్గొని ధ్యానం ప్రాముఖ్యతను తెలుసుకున్నారు.



## శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో గణితంలో పట్టు సాధించాలి

### ఆదర్శ విద్య సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు



కాటారం, డిసెంబర్ 21, మేజర్ సూర్య న్యూస్: ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్ ను పూర్తిగా తీసుకొని గణితంలో పట్టు సాధించాలని ఆదర్శ విద్య సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు అన్నారు. డిసెంబర్ 22వ తేదీ ప్రఖ్యాత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని ఆదర్శ విద్యాలయంలో మ్యాథ్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు గణితశాస్త్ర ఎగ్జిబిట్లు, నూతన ఆవిష్కరణలు, ఇతర ప్రాజెక్టులను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ కరుణాకర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శాస్త్రీయ దృక్పథాన్ని అవలవర్చుకొని శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని మంచి పనులకు వినియోగించుకోవాలన్నారు. మ్యాథ్స్ ఫెయిర్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జనగామ కార్తీక రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు బి ఏ రావు, వెంకట్రాజం , సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# జంక్ ఫుడ్ లతో తీవ్ర అనారోగ్య సమస్యలు

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొంది దివాకర్

గోవిందరావుపేట, డిసెంబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య): జంక్ ఫుడ్ పిజ్జాలు, బర్గర్లు తినడం వల్ల అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడాల్సి వస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇన్చార్జి ఎంఈఓ గొంది దివాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో, మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్ తో తెలంగాణ వంటకాలను తయారు





చేయించి ప్రదర్శించారు. సర్వపిండి, సకినాల పిండి, అరిసెలు, గారెలు, రాగి లడ్డూలు, నువ్వుల లడ్డులు తదితర పోషకాలు కలిగిన పిండి వంటలు తయారుచేసి ప్రదర్శించారు. పండ్లు, కూరగాయలు, గుడ్లు, మాంసం, చేపలు తదితర ఆహార పదార్థాల వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం తక్కువని సూచించారు. పిజ్జాలు బర్గర్ల వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, వనజ, సుగుణ దేవి, వెంకటలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి

## మంత్రివర్గం నుండి భర్త రఫ్ చేయాలి

## కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్



తాడ్వాయి డిసెంబర్ 21మేజర్ న్యూస్ సూర్య: భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పడమే కాకుండా హోం మంత్రి పదవి నుండి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి స్వేచ్ఛ మానవత్వం సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామ్య విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని పదేపదే విమర్శించడం ఏ నేరం కిందికి వస్తుందో అని అమిత్ షా దేశ ప్రజలకు తెలపాలన్నారు. అంబేద్కర్ గారి శాస్త్రీయమైన ఆలోచనలు అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనవ మనువాదం భావజాలాన్ని పదేపదే పార్లమెంటులో ప్రస్తావించడం అనాగరికరమైన ఆలోచనలకు నిదర్శనమని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారంగానే అమిత్ షాను కూడా తమ పదవికి ప్రమాణ స్వీకారం చేసిన విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పదేపదే రాజ్యాంగం మీద అంబేద్కర్ గారి దేశ వ్యాప్తంగా విషం సిమ్మే కార్యక్రమాలు చేస్తుందని దీనిని ఉపవాసం హరించుకోకపోతే దేశ ప్రజలు నిరసన చేపట్టి బిజెపి నాయకులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అయన హెచ్చరించారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, డిసెంబర్ 21(మేజర్ న్యూస్ సూర్య): శనివారం రోజున మంత్రివర్యలు సీతక్క గా ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత వారం రోజుల క్రితం దేవాదుల గ్రామానికి చెందిన చిలుముల లక్ష్మి (70) బుట్టాయిగూడెం గ్రామంలో తాడిచెట్ల దగ్గర అనుకోకుండా కాలు జారీ బస్ మీద నుండి కిందపడి అక్కడికక్కడే లక్ష్మి మృతి చెండటం జరిగింది.విషయం తెలుసుకున్న కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు దేవాదుల గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి లక్ష్మి పెద్ద కర్మ కు 50 కేజీల బియ్యం, వంట సామాను కూరగాయలు సహాయం చేసి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎటువంటి సమస్యలోనైన అండగా ఉంటుంది అని వారి కుటుంబానికి పూర్తి భరోసా ఇచ్చారు....ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోట నాగేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిదరీ సుమన్, యూత్ కాంగ్రెస్ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటర్ దుర్గం భైరేష్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు జాడి నరేష్, కిరణ్, అంబరకాని సమ్మయ్య, బొల్లె సమ్మయ్య బొల్లె వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు

### 17 డివిజన్ అధ్యక్షులు - పసునూరి వేణుగోపాల్



గీసుగొండ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): ఇళ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేపిస్తామని 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ అన్నారు.శనివారం డివిజన్ లోని స్తంభంపల్లి గ్రామంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలమేరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా అధికారులతో కలసి కాంగ్రెస్ నాయకులు సర్వేలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుందని,అందులో భాగంగా ఇందిరమ్మ రాజ్యం - ఇంటింటి సౌభాగ్యం అనే రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో నిరుపేదలను గుర్తించి, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబోతున్నట్లు తెలిపారు.ఇంటింటి సర్వేలో వార్డ్ ఆఫీసర్ కృష్ణ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏల్లాపురం భరత్, పసునూరి శ్రవణ్ కుమార్, పోచన శ్రీలత శ్రీనివాస్,బట్టమేకల భరత్, సమన్వయ కమిటీ సభ్యులు ఆకుల మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు దుస్సా కమలాకర్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కలకొట్ల రాజు,పోచన రాజు,కాట్రావుల రవి,జిల్లారపు మధుసూదన్,కుంచాల సుధాకర్,చేసారాలు మోహన్ రావు తదితరలు పాల్గొన్నారు.



## విద్యుత్ తీగలకు తగిలి ఒకరి మృతి

చిట్యాల, డిసెంబర్ 21 మేజర్ న్యూస్: అటవీ జంతుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలకు తగిలి ఒకరు మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి మండలంలోని వెంచరామి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... టేకుమట్ల మండలం బూర్నపల్లి గ్రామానికి చెందిన లోకిని గణేష్(24), చిట్యాల మండలంలోని వెంచరామి గ్రామానికి శుక్రవారం సాయంత్రం పని మీద వెళ్లాడు. శనివారం వాట్సఅప్ గ్రూప్ లలో ఒక వ్యక్తి మృతి చెందడంపై తెలియడంతో భార్య కుటుంబ సభ్యులు వెంచరామి ఘటనా స్థలానికి వెళ్లి చూడగా మృతి చెందింది తన భర్త అని మృతుని భార్య అపర్ణ నిర్ధారించింది. మృత దేహం పక్కనే అడవి జంతువుల కోసం ఏర్పాటుచేసిన ఇనుప కరెంటు వైర్లు, అడవి పంది చనిపోయి ఉందని మృతుడి భార్య లోకని అపర్ణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతుడి భార్య అపర్ణ ఫిర్యాదు మేరకు స్థానిక సీఐ మల్లేష్, ఎస్ఐ శ్రావణ్ కుమార్ లు ఘటన స్థానిక వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



# అర్ధనగ్న ప్రదర్శనతో సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

ములుగు, సూర్య ప్రతినిధి డిసెంబర్ 21 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె శనివారం నాటికి పన్నెండవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా శనివారం వినూత్నంగా అర్ధనగ్న ప్రదర్శన చేసి తమ సమస్యలు పరిష్కరించాలని, తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, ఆలోపు పే స్కేల్, ప్రభుత్వ ఉద్యోగుల వలె సిసిఎల్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేయాలని, పిటిఐలకు 12 నెలల వేతనం, ప్రతీ ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 5లక్షలు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, 61 సం.లు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షులు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు రాజేశ్వరి, స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి, దేవేందర్, వెంకటేశ్వర్లు, నీలంబాబు, సుబ్బారెడ్డి, రజిత, అనిత, కళ్యాణి, ఈశ్వరి, చందన, స్పెషల్ ఆఫీసర్లు భాగ్యలక్ష్మి, పుష్పనీల, అశ్విని, వెంకటలక్ష్మి, లలిత, ఉమాదేవి, ప్రతిభ, శాంత, విజయలక్ష్మి, రమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే దోహదం

### జిల్లా యువజన క్రీడల అధికారి తులా రవి



ములుగు, సూర్య ప్రతినిధి డిసెంబర్ 21 (మేజర్ న్యూస్): మహిళలకు ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి తులా రవి అన్నారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గిరిజన భవన్ లో సీఎం కప్ -2024 క్రీడల్లో భాగంగా కరాటే పోటీలను కరాటే క్రీడల కన్వీనర్ అజ్మీరా రాజు నాయక్ తో కలిసి ప్రారంభించారు. ములుగు జిల్లాలో ఉన్న క్రీడాకారులు ఇందులో పాల్గొంటున్నారని, పురుషుల విభాగంలో 14-15 సంవత్సరాలు, జూనియర్ విభాగంలో 16-17 సంవత్సరాలు, సీనియర్ విభాగంలో 18 సంవత్సరాలు, విద్యార్థినిలు, మహిళలు క్యాడేట్ కేటగిరీలో 14-15 సంవత్సరాలలోపు మరియు జూనియర్స్ 16-17 సంవత్సరాలు లోపు విభాగంలో అలాగే సీనియర్ 18 సంవత్సరాల బాలికల విభాగంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిలో విజేతలుగా నిలిచిన 21 మందిని జిల్లా నుండి రాష్ట్రస్థాయి క్రీడలకు పంపనున్నట్లు తెలిపారు.



# పదవి ఉన్నా లేకున్నా ప్రజలతో ఉంటా

**ప్రజా పాలన పక్కన పెట్టి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు**

**ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తున్నారు**

**ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం**

**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**ఆరు నెలలుగా కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేయాలని ప్రయత్నిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**

**ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**



పరకాల, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: పదవనేది శాశ్వతం కాదని పదవి ఉన్నా..లేకున్నా..ప్రజలతో ఉంటా..ప్రజల్లోనే ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ఆర్.ఆర్.గార్డెన్స్ పోచంపల్లి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరకాల,దామెర మండలాలకు చెందిన 650 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పదవున్నా లేకున్నా ప్రజల్లోనే ఉంటానని అన్నారు. సంవత్సర కాలంగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకే శిలాఫలకాలు పెట్టె పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. సంగెం,గీసుగొండ శివారులో కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు భూసేకరణకు రైతుల సహకారం



ఎంతో ఉందని, వారి సహకారంతోనే 1350 ఎకరాల భూమి సేకరణ చేయడం జరిగిందన్నారు. భూమి కోల్పోయిన రైతులకు మంచి ధర కల్పించడమే కాకుండా ఎకరాకు 100 గజాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. వస్త్ర పరిశ్రమలో ఏర్పాటు అవుతున్న కంపెనీలలో శిక్షణ పొందిన మీ అందరికి ఉపాధి కల్పిస్తామని అన్నారు. అందుకోసమే నియోజకవర్గంలో ఉచితంగా కుట్టుమిషన్ లో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు.అందుకు సహకరించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మీకిచ్చిన కుట్టు మిషన్లతో మీ కుటుంబానికి ఆర్థికంగా ఆసరాగ ఉండేలా పని చేసుకోవాలని మహిళలకు సూచించారు. త్వరలోనే మిగిలిన గ్రామాల మహిళలలకు కుట్టు మిషన్లు అందచేస్తామ న్నారు. ఆత్మకూరు, గీసుగొండ,సంగెం మండలాలలో కూడా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని అన్నారు. మీ అందరి దీవెనలతో గత పది సంవత్సరాలు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని గుర్తుచేశారు. గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజాపాలన పక్కన పెట్టి రేవంత్ రెడ్డి కక్ష సాధింపుచర్యలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తున్నారన్నారు. అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరేచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. సంవత్సర కాలం కాంగ్రెస్ పాలన వల్ల మల్లి 5 ఏండ్లు వెనక్కి వెళ్లిందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంత గొప్పగా కార్యక్రమ ఏర్పాటుకు కృషి కమిటీ సభ్యులను అభినందిస్తున్నట్లు తెలిపారు. జనగామలో ఏర్పాటు చేయాల్సిన కుట్టుమిషణ్ శిక్షణ కేంద్రాలను చల్లా ధర్మారెడ్డి కోరిక మేరకు పరకాల నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైతే కుట్టుమిషన్ శిక్షణ పొంది సర్టిఫికెట్ పొందుతారో వారికే కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మీకిచ్చిన మిషన్లపై పనిచేస్తూ ఆర్థికంగా పురోగతి సాధించి మీ కుటుంబానికి ఆసరాగా ఉండాలని ఆకాంక్షించారు. కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటు కోసం భూసేకరణలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. ప్రపంచ దేశాల్లోని గొప్ప పేరుగాంచిన పరిశ్రమల ఏర్పాటుకు కేసీఆర్, కేటీఆర్ శ్రమ ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఆరు నెలలుగా కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేయాలని రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. కేసులకు, కుట్రలకు భయపడే వాళ్లం కాదన్నారు. కార్యక్రమంలో పరకాల, నడికూడ, పరకాల పట్టణ, దామెర మండలాల ప్రజాప్రతినిధులు,మాజీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



# సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం



**విద్యుత్ శాఖ డిఈఈ వై రాంబాబు**

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్21,మేజర్ న్యూస్(సూర్య): ఈ నెల 23 సోమవారంరోజున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డిఈఈ వై రాంబాబు శనివారం తెలిపారు.ట్రాన్స్కో వారు 132/33 కెవి రఘునాథపల్లి సబ్ స్టేషన్ లో అలాగే 132 కెవి స్టేషన్లో ఘనపూర్ సబ్ స్టేషన్లో అత్యవసర మరమ్మత్తులు చేపడుతున్న కారణంగా స్టేషన్ ఘనపూర్, చిల్పూర్ అలాగె జఫర్గఢ్ మండలాల్లో విద్యుత్ సరఫరాలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నాం 2 గంటల వరకు అంతరాయం ఏర్పడునని తెలిపారు. గృహ వినియోగదారులకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా విద్యుత్ సరఫరా చేయబడుతుంది.కావున ముఖ్యంగా రైతులు అదేవిధంగా ఇతర వినియోగ దారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని డిఈఈ తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడి మెటీరియల్ పంపిణీ



రాయపర్తి, డిసెంబర్ 21(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్స్ ఆఫ్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో శనివారం స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బిల్లా సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.తాము చదువుకున్న పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు వారికి తోచిన సహాయం చేయడంతో ఆనందా తృప్తిని ఇస్తుందని అన్నారు.విద్యార్థులకు ఏమైనా అవసరం ఉన్నట్లయితే మా వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గారే కృష్ణమూర్తి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రావులా అనిల్,అల్లాడి సతీష్,పాఠశాల ఉపాధ్యాయులు జి ప్రవీణ్ రెడ్డి,రోజా రాణి, సురేందర్ ,సంధ్యారాణి, స్వామి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్లు, ఇంటి పట్టాలు అందించాలి



## సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

## సిపిఎం మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి

తాడ్వాయి డిసెంబర్ 21మేజర్ న్యూస్ సూర్య: నిరుపేదలందరికీ ఇండ్లు, ఇంటి పట్టాలు అందించాలని సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి దుగ్గి చిరంజీవి అన్నారు. మండలంలోని కాటాపూర్ గ్రామంలో ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు పట్టాలు అందించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 గత సంవత్సరం పేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలను ఇప్పటివరకు పంచి ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి వారం లోగా పట్టాలిచ్చి పేదలకు ఇంటి స్థలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

లేదంటే జనవరి మొదటి వారంలో ఎర్రజెండాలు పాతి పేదల ఆధ్వర్యంలోగుడిసెలు వేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి సభ్యుడు చిట్టినేని శ్రీను,కాటాపూర్ సహాయ కార్యదర్శి ఎర్రోజు సత్యనారాయణ, కార్యదర్శి కాటా నర్సింగరావు,గిరిజన సంఘం మాజీ నాయకులు బాబురావు,మహిళలు లంజపెల్లి రేణుక,మడిపెల్లి భాగ్య, ఇల్లందుల లక్ష్మి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## వైద్య అధికారులను అభినందించిన జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు



తాడ్వాయి డిసెంబర్ 21మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి వైద్యశాలలో ఉన్న వైద్యం కొరకు వచ్చిన రోగుల అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. రికార్డులను అటెండెన్స్ రిజిస్టర్,వార్డులను పరిశీలించగా డెలివరీకి వచ్చిన గర్భిణీ స్త్రీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,సిబ్బందిని అభినందించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. చిరంజీవి,డి.పి.ఓ సంజీవరావు,స్టాఫ్ నర్స్ ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## నాగపురి రాజమౌళి గౌడ్



చిట్యాల, డిసెంబర్ 21 మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు తెలియజేయాలని బిజెపి క్రమ శిక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగపురి రాజమౌళి గౌడ్ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని గోపాలపూర్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగపురి రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర పథకాల్లో నరేంద్ర మోడీ పథకాలే ఉన్నాయని, ప్రతి పథకం ప్రజలకి చేరువయ్యే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. నరేంద్ర మోడీ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని వారికి మనం మన పథకాలను వివరించాల్సిన బాధ్యత మన పైన ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాచర్ల రఘు, శ్రీ పెల్లి అనిల్, గొర్రె శేషి తీగల జగ్గయ్య, సుదగాని శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి సదానందం, చెన్నవెన సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

గీసుగొండ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని ధర్మారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం,గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆర్ కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ బ్యాంకు మేనేజర్ రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు గణిత సమస్యలను చేయడంపై పట్టు సాధించాలని,పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.అనంతరం ఏర్పాటు చేసిన రంగవల్లి,ఉపన్యాసం పోటీలలో మొదటి బహుమతి సాధించిన రాఖీబ్ ,రాజ్ కుమార్, ఈశ్వరి, మైతిలి ,కావ్య శ్రీ విద్యార్థులకు బహుమతులు అందచేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.సూరయ్య ,కే.కృష్ణ ,సుధారాణి ,సిహెచ్ కుమారస్వామి,ఎం బాబు,కే. కుమారస్వామి,ఎంమల్లయ్య ,బాలరాజు ,ఎండి జలీల్ పి సాంబయ్య, ఎండి నజీరుద్దీన్, బి మల్సూర్ ,సీతారాములు జి రాజు ,లక్ పతి ,నగధర రాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నమ్ముకున్న కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అండ డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



నర్సింహులపేట, డిసెంబర్21 సూర్య మేజర్ న్యూస్. నమ్ముకున్న కార్యకర్తలకు బిఆర్ఎస్ అండ డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్. శనివారం మండల కేంద్రంలోని బొజ్జన్నపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఇసంపెల్లి అనిల్ ని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించి, మనోధైర్యం నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడుమైదం దేవేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇసంపెల్లి వెంకన్న, పిర్నాకి వెంకన్న, రాంపెల్లి రమేష్, బేతమల్ల వెంకన్న, మూల శ్రీనివాస్ రెడ్డి, పల్లెల్లో సత్యనారాయణ రావు, పల్లెల వెంగళరావు, అడ్వకేట్ గౌస్, బానోతు వీరన్న, సైదులు, బానోతు సీతారాములు, బానోత్ హత్తి రామ్, బానోత్ రమేష్, వెంకటేష్, మధు,సారయ్య, తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షన్ డే వేడుకలు

రాయపర్తి,డిసెంబర్ 21(మేజర్ న్యూస్ సూర్య):వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో శనివారం పెన్షనర్స్ డే వేడుకలను పెన్షనర్ల సంఘం అధ్యక్షులు అబ్బోజు రామ్మోహన చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీపాద సోమయ్య,ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ రావడానికి కారణమైన డికార్న్ జస్టిస్ వైవిచంద్ర పెన్షన్ పొందే ప్రతి వ్యక్తి కృతజ్ఞతా పూర్వకొగా ఉండాలని చెప్పారు. వృద్ధాప్యంలో పెన్షన్ పొందడం ఒక హక్కు అని దాన్ని చట్టపరం చేయడానికి పైవాళ్లు కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్ రావు,సోమలక్ష్మి, సోమక్క ఎండి ఉస్మాన్ పెద్దగోని ప్రేమలీల, లక్కం నరసయ్య, రాణమ్మ ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

### గణిత శాస్త్ర పితామహుడు కి ఘన నివాళులు

### ఎంపియుపిఎస్ లో ఘనంగా గణితదినోత్సవం

### .ప్రధానోపాధ్యాయులు ఏవి సంజీవరావు





నెల్లికుదురు డిసెంబర్ 21 మేజర్ న్యూస్(సూర్య) గణిత శాస్త్ర పితామహుడు అయినటువంటి శ్రీనివాస రామానుజన్ జయంతిడిసెంబర్ 22 కావడంతోముందస్తుగాగణిత దినోత్సవాన్ని శనివారం మండలంలోని నైనాల గ్రామం లోఎంపీ యుపిఎస్ పాఠశాలలోప్రధానోపాధ్యాయులు సంజీవన ఆధ్వర్యంలోశ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, విద్యార్థులకుగణిత శాస్త్రానికి సంబంధించి పోటీలు వివిధ రకాల సంస్కృతిక పోటీలు నిర్వహించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఉపాధ్యాయుడురాజు తనసొంత ఖర్చులతో బహుమతులు అందజేశారని, మధ్యాహ్నం విద్యార్థులకు చికెన్తోభోజనం ఏర్పాటు చేశారనిఅన్నారు. విద్యార్థులతో గణిత శాస్త్రానికి సంబంధించిన గుర్తులనుఏర్పాటు చేసే వినూత్నంగా విద్యార్థులను ప్రోత్సహించారని,ఉపాధ్యాయులను అభినందించారు.ఇలాంటి ఉపాధ్యాయులు పాఠశాలలో ఉంటే చిన్నారులుఅధిక సంఖ్యలో పాఠశాలలో చేరుతారనిగ్రామస్తులు చిర్రభగత్ అన్నారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు సోమయ్య,రాకేష్,రాంబాబు,ఆఫీస్ సబార్డినేట్ సమ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

### మహర్షి విద్యార్థుల క్షేత్ర సందర్శన



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 21, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మహర్షి విద్యాలయ విద్యార్థులు మల్యాల కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. జె.వి.ఆర్ ఉద్యాన పరిశోధన కేంద్రం మల్యాల కెవికె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ రకాల పండ్ల తోటల పెంపకాన్ని పంట సాగు క్షేత్రాలను సందర్శించారు. విద్యార్థులకు వ్యవసాయ ఉత్పత్తులు, పండ్ల తోటల పెంపకంపై అవగాహన కల్పించడంతోపాటు, సేంద్రీయ విధానం వల్ల కలిగే ఉపయోగాలను వివరించడానికి క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని చేపట్టినట్లు కరస్పాండెంట్ సుధా అర్జున్ రెడ్డి తెలిపారు. కెవికె ప్రొఫెసర్ నాగరాజు మొక్కలకు అంట్లు కట్టే విధానం పండ్ల తోటల పెంపకం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ శ్రీనివాస్ నరేందర్ సురేష్ లతా యశస్విని మరియు 8 మరియు 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ మాధవాపురంలో గణిత దినోత్సవ సంబరాలు







మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 21, మేజర్ న్యూస్(సూర్య):ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మహబూబాబాద్ మండలం మాధవాపురం ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రి నారాయణ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .అనంతరం విద్యార్థులు తయారుచేసిన 15 గణిత నమూనాలతో కూడిన మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవం అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శన ద్వారా విద్యార్థులు గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టుకొని, గణితంలో పట్టు సాధించాలని మరియు గణితంలో నైపుణ్యం ఉన్నవారు దేన్నైనా సాధించగలరని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు చొల్లేటి పరమాత్మ చారి మరియు ఉపాధ్యాయ బృందం స్నేహలత,నాగయ్య,రమాదేవి,బాబు రెడ్డి,సుజాత,సౌభాగ్య, హైమావతి మమత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం ప్రభుత్వ ఆదేశాల అనుసారం తల్లిదండ్రుల సమావేశాన్ని కూడా ఘనంగా నిర్వహించారు ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మైనార్టీ మండల అధ్యక్షులు మౌలానా



నెల్లికుదురు డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య)మైనార్టీల కుట్టు మిషన్ల దరఖాస్తు రాష్ట్రప్రభుత్వ ఆహ్వానం ఆన్లైన్ గడువు ఈనెల 31వరకు తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీమహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనిలక్ష్యంతో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఇంద్రమ్మమహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిందని దానిలోభాగంగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న ఉచితకుట్టు మిషన్లు జిల్లాలోని మైనార్టీ మహిళలు ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆన్లైన్గడువు ఈనెల 31 వరకు చివరి తేదీ అనిమైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు దరఖాస్తుచేసుకోవాలని మైనార్టీ మండలఅధ్యక్షులు ఎండి మౌలానా కోరారు.శనివారం మండల కేంద్రంలోసూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూఈపథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే 18 నుండి55 సంవత్సరాల వయసు కలిగి ఆధార్ కార్డుఓటర్ ఐడి కార్డుతో పాటు కనీస విద్యార్హత ఐదవ తరగతి కలిగి ఉండాలన్నారు.తెల్ల రేషన్ కార్డులేదా ఆహార భద్రత కార్డు ఉండాలని,ఇవి రెండూ లేని వారు గ్రామీణ ప్రాంతంలోని వారైతే1,50,000 లోపు పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల లోపు ఆదాయ ధ్రువీకరణ పత్రం స్థానికతహసిల్దార్ కార్యాలయం నుండి పొంది ఉండాలన్నారు.అదేవిధంగా గుర్తింపు పొందిన శిక్షణసంస్థలులేదా తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా టైలరింగ్ కోర్సుల్లో శిక్షణ పొందినవారికి ప్రాధాన్యత ఇవ్వడం అవుతుందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు అర్హత కలిగినమహిళలు తమ పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో డిసెంబర్ 31 లోపు ఇంద్రమ్మ మహిళా శక్తి స్కీంవెబ్సైట్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు ఆన్లైన్ ప్రక్రియ అనంతరం హార్డ్కాపీలను డౌన్లోడ్ చేసుకొని సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జతపరిచి జిల్లా కలెక్టర్ నందు గల మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందించాలన్నారు. ఈఅవకాశాన్ని మైనార్టీ వర్గాలకు చెందిన ముస్లిం క్రిస్టియన్ సిక్కులు బౌద్ధులు జైనులు పారిశు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు పేద మైనార్టీ మహిళలకు విడాకులు పొందినవారికి వితంతువులు ఒంటరి మహిళలకు అనాధలకు తొలి ప్రాధాన్యతకల్పించబడుతుందన్నారు.

# మున్సిపాలిటీగా ఏర్పాటైన కేసముద్రం

### అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు

### సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన మండల

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



కేసముద్రం,డిసెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసి కేసముద్రం ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబా బాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్,ఎంపీ పోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి లకు కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా శనివారం అసెంబ్లీలో మున్సిపల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అసెంబ్లీ వేదికగా కేసముద్రం గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించడం పట్ల అల్లం నాగేశ్వర్ రావు హర్షం వ్యక్తం చేశారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ ల సహకారంతో కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించి కేసముద్రం రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తారని మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆకాంక్షించారు.

# ఖబర్దార్ అంబేద్కర్ ద్రోహుల్లారా





### కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్
### జిల్లా కేంద్రంలో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను కించపరుస్తూ మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని భారీ నిరసన ర్యాలీ
### అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసిన కిసాన్ పరివార్ సభ్యులు
### మద్దతు తెలియజేసిన దళిత,గిరిజన,ప్రజా,విద్యార్థి సంఘాలు

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 21, మేజర్ న్యూస్(సూర్య):అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను బర్త్ రఫ్ చేయాలని, అదే విధంగా అతని పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని,మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలని సామాజిక దళిత, గిరిజన,ప్రజా,విద్యార్థి సంఘాల నేతల ఆధ్వర్యంలో కిసాన్ పరివార్ సభ్యుడు ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు గుగులోతు శివవర్మ నాయక్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బస్ స్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరవ్యాఖ్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని,శనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం దగ్గర భారీ నిరసన చేపట్టారు,అమిత్ షా ఖబద్దార్,అంబేద్కర్ జిందాబాద్, రాజ్యాంగం వర్ధిల్లాలి, అంటూ నినాదాలతో మానుకోట పట్టణంలో మార్మోగించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు.సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ లో ముఖ్య అతిథిగా హాజరైన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో, అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు, భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు.ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు, తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు.. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు.దళిత,గిరిజన,ప్రజా సంఘాల,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నేతలు మహమ్మద్ ఫరీద్, సీనియర్ జర్నలిస్టు డివై గిరి,ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, కిషన్ నాయక్,నీరుడు సమేల్, కన్నా,విద్యార్థి జన సమితి మనోజ్, లు మద్దతు పలికి మాట్లాడారు.అమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు

ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు.. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సభ్యులు విష్ణు నాయక్, గోర్ సేన బిచ్చు నాయక్,హరి నాయక్,ఎల్ హెచ్పిఎస్ జిల్లా నేతలు శ్రీను నాయక్, ఎల్ ఎస్ ఓ జిల్లా నాయకులు గుగులోతు వెంకటేష్ నాయక్,బానోతు జవహర్లాల్ నాయక్, కిసాన్ పరివార్ టీమ్ సభ్యులు ఎడలి వెంకన్న, గణేష్, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## సహజ పౌష్టికాహారంతోనే పిల్లల్లో సర్వతోముఖాభివృద్ధి
### స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం కోట కనకయ్య



కేసముద్రం, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): సహజ పౌష్టికాహారంతోనే పిల్లల్లో సర్వతోముఖాభి వృద్ధి కలుగుతుందని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య అన్నారు. శనివారం మండలంలోని అన్నారం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు బత్తుల శ్రీధర్ ఆధ్వర్యంలో పీటీఎం లో భాగంగా తెలంగాణ ఆహారోత్సవం కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య మాట్లాడుతూ.. సారం లేని, అనేక వ్యాధులకు గురి చేసే జంక్ ఆహారాన్ని తీసుకోకుండా సహజమైన పౌష్టికాహారం తీసుకోవడం వలననే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీధర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.ఈ ఆహారోత్సవం కార్యక్రమం పురస్కరించుకొని ఉపా ధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రు లు తమ ఇంటి వద్ద తయారుచేసి పాఠశాలకు తీసుకు వచ్చిన వివిధ రకాల సహజ సిద్ధమైన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంతో పాఠశాలలో పండుగ వాతావరణం ఏర్పడగా,పిల్లలు ఉత్సాహంగా సంతోషంగా వివిధ రకాల ఆహార పదార్థాలను భుజించారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ కె.నీలమ్మ, బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు బీరం జనార్దన్ రెడ్డి, అన్నారం పాఠశాల ఉపాధ్యాయులు ఎస్. సోని,జి.భద్రయ్య,వి. సత్యనారాయణ,వి.దీపిక, ఆర్.రత్నకుమారి, అంగన్వాడీ టీచర్స్ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ ఆరవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి
### జిల్లా కార్యదర్శి ఈదురు రమేష్




దంతాలపల్లి డిసెంబర్21 (సూర్య మేజర్ న్యూస్ ) 28, 29,30 తేదీలలో నల్లగొండలో జరుగు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమము ఈరోజు దంతాలపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో మండల ఉపాధ్యక్షులు భూక్యా పార్వతి రాథోడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి ఈదురు రమేష్ మాట్లాడుతూ ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగ పరిస్థితిలు, విద్యారంగ బలోపేతం, విద్యారంగ మరియు ఉపాధ్యాయ రంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు ఈ మాసభలకు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , రోడ్ల భవనముల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పాఠశాల విద్యా డైరెక్టర్ ఈ వి నరసింహారెడ్డి గార్లు, హాజరవుతారని తెలిపారు ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



వర్ధన్నపేట.డిసెంబర్21(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట మండలంలోని, కట్రియాల గ్రామ ఉప్పరపెల్లి క్రాస్ రోడ్ లోని ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండిఅక్బర్ మనుమడు, రేమన్స్ జన్మదిన వేడుకలకు,వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వర్ధరాజేశ్వర్ రావు పాల్గొన్ని రెమన్స్: ను ,ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యెద్దు సత్యం,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి చోట బాయ్,జిల్లా నాయకులు పోషాల వెంకన్న గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాంపెల్లీ రవీందర్,తీగల సునీత గౌడ్,తాటికాయల కుమారస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మారుపట్ల సాయికుమార్, బుక్యా మల్లు నాయక్,సంది మధుకర్ రెడ్డి,బుఖ్య సోముల నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా నారికేళ పడిపూజ మహోత్సవం





### ముఖ్యఅతిథిగా హాజరైన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్.

కేసముద్రం,డిసెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య):శ్రీ ధర్మశాస్త్ర దేవాలయ గురుస్వాముల ఆధ్వర్యంలో కీర్తి సుధాకర్ గురుస్వామి 18వ, నారికేల పడిపూజ మహోత్సవం శుక్రవారం ఆలయ ప్రధానతాంత్రి కల్లూరి మఠం విష్ణు నారాయణ పొట్టి దివ్య హస్తములచే అయ్యప్ప స్వామి దివ్య పడిపూజను కేసముద్రం విలేజ్ లో గ్రామ అయ్యప్ప భక్త బాంధవుల సమక్షంలో స్థానిక ఆంజ నేయస్వామి దేవాలయం లో కొబ్బరి చెట్టు నాటి, అనంతరం పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా,కన్నుల పండువగా నిర్వహించారు.నారీకేళ పడిపూజ మహోత్సవానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. అనంతరం సమ్మయ్య గౌడ్ సుధాకర్ స్వామి, విష్ణు నారాయణ పొట్టి స్వాములను శాలువాలతో సత్కరించి, ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల గురు స్వాములు మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రంగారావు, సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్,ఆలయ అధ్యక్షులు వోలం చంద్రశేఖర్, కార్యదర్శి పోలేపల్లి యాకూబ్ రెడ్డి, కోశాధికారి బోగోజు నాగేశ్వర చారి,ధర్మకర్తలు చింత నాగేశ్వరరావు, తంగళ్ళపల్లి భాస్కర్, అన్నదాన ప్రసాద వితరణ మండలి కూరెల్లి సతీష్, పెరుమాండ్ల ఎల్లాగౌడ్, సోల్జర్ మిత్రులు, కేసముద్రం విలేజ్ మట్టి గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ గురు స్వాములు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ లో ఘనంగా ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు





కేసముద్రం,డిసెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య):గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి, జాతీయ గణిత దినోత్సవ వేడుకలను కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కు గణిత రంగోలి, గణిత ప్రతిభ పరీక్ష, క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గణిత ల్యాబ్ ప్రారంభిం చారు.పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బందెల రాజు మాట్లాడుతూ.. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ గొప్పతనం, ఆయన సాధించిన వివిధ విజయాలను పిల్లలు స్ఫూర్తి గా తీసుకోవాలని అన్నారు. నిత్య జీవితం లో గణితం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. గణితం లో ప్రతిభ కనబర్చిన వారు అన్ని సబ్జెక్టు లలో ప్రావీణ్యత పొందుతారని, గణితం అనేది అనేది అన్ని శాస్త్రాలకు ముఖ ద్వారం లాంటిది ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం లో గణిత ఉపాధ్యాయులు మధు, యాదగిరి, మదన్మోహన్, ముదిగిరి సదయ్య, బొల్లెద్దు చందర్, శ్రీనివాస్, సురేష్,నర్సింహ రెడ్డి, కృష్ణవేణి, కుమార స్వామి, విజయ్,శ్రీనివాసులు, సత్యనారాయణ,జ్యోతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి
### డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మురళీధర్
### కేసముద్రం పీహెచ్సీ ని తనిఖీ చేసిన డీ ఎం అండ్ హెచ్ ఓ.



కేసముద్రం,డిసెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): వైద్యులు,వైద్య సిబ్బంది సమయపాలన పాటించా లని మహబూబాబాద్ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మురళీధర్ అన్నారు.శనివారం డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మురళీధర్ కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ వైద్య సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా వైద్య సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకొని స్టాఫ్ నర్స్ ను డిప్యూటేషన్ పంపిస్తామని అన్నారు.ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని డీఎం అండ్ హెచ్ ఓ మురళీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ టి. నంబికిషోర్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సురేష్, సీ హెచ్ ఓ మహమ్మద్ సాజిద్ హుస్సేన్, ఎస్ యు ఓ రామకృష్ణ తోపాటు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చర్లపల్లి పాఠశాల లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు



### ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ చాడ

పరకాల రూరల్ డిసెంబర్ 21 మేజర్ న్యూస్: నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారంగా ఫుడ్ ఫెస్టివల్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చర్లపల్లి మాజీ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలకు పౌష్టికరమైన ఆహారాన్ని చిన్నప్పటి నుంచి పిల్లలకు అందించినట్లయితే పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదుగుతారని తల్లిదండ్రులతో అన్నారు. ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుంచే అన్ని రకాల కూరగాయలను ఆకుకూరలను ,పప్పులను తినే విధంగా తినే విధంగా రుచికరమైనటువంటి భోజనాన్ని అందించాలని, అప్పుడే వారి మానసిక ఎదుగుదల బాగుంటుందని, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లులు తెచ్చినటువంటి వివిధ రకాల వంటకాలను పరిశీలించి బాగుందని కితాబిచ్చారు. ఫుడ్ ఫెస్టివల్ లో బిర్యాని, చికెన్, వెజిటేబుల్ బిర్యాని, పులిహోర, దద్దోజనం, బెల్లన్నం,కరివేపాకు రైస్, గోంగుర పచ్చడి వివిధ రకాల కూరగాయలు తో తయారు చేసిన కూరలు ,రాగిసంకటి, సర్వపిండి, పేలాల ముద్దలు, తల్లులు తీసుకువచ్చారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, కంచ రాజు కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, తల్లిదండ్రులు పున్నం చందర్, మహేందర్, శివకుమార్, హరిత, నాగరాణి, స్వప్న, కవిత, సుచిత, కోమల, రమ ప్రవళిక, స్రవంతి, శివాని, అంజలి, పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో నిర్లక్ష్యం వహించవద్దు

### అధికారులు ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### క్షేత్రస్థాయిలో సర్వే ను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి



పరకాల రూరల్ డిసెంబర్ 21 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న తీరును శనివారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఇండ్ల సర్వే తీరు ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు . ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల ప్రకారం గ్రామ పంచాయతీ లో సమర్పించిన దరఖాస్తులు పంచాయతీ కార్యదర్శులు సర్వే చేస్తున్న తీరును అదనపు కలెక్టర్ అడిగి తెలుసున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన అన్ని దరఖాస్తు సర్వే చేయడం జరుగుతుంది అని ఎవరైనా దరఖాస్తు చేసుకోకుంటే వారు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అధికారులు నిర్లక్ష్యం తగదు అని సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె నారాయణ. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు. తహసీల్దార్ శైలజ .పంచాయతీ కార్యదర్శి రిజ్వానా .ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులు బ్యాంకు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





### ఎస్బిఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్ షేక్ అబ్దుల్ రహీం

పరకాల రూరల్, డిసెంబర్ 21 మేజర్ న్యూస్: నడి కూడ మండల రైతులు బ్యాంకు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ షేక్ అబ్దుల్ రహీం అన్నారు. శనివారం పరకాల ఎస్ బి ఐ శాఖ ఆధ్వర్యంలో నడికూడ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎస్బిఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రహీం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు ఋణం తీసుకోవడం తో పాటు చెల్లించడం ముఖ్యం అని, చెల్లించలేని పరిస్థితి లో ఉంటే బ్యాంకు అధికారులను కలిసి ఇబ్బందులు చెప్పుకోవాలన్నారు. బ్యాంకు లు, రైతులు ఎప్పటికి వుంటాయని రైతులు వాటిని తమదిగా భావించి సేవలు పొందాలని ఆర్. ఎం. కోరారు. తక్కువ వడ్డీ తోటి రైతులకు పంట రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. మండల పంచాయతీ అధికారి చేతన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సాగు చేయడం మానేస్తే ప్రజలకు ఆహార ధాన్యాల కొరత వస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకు లు అందిస్తున్న పథకాల తో వ్యవసాయం లో రాణించాలని కోరారు. రైతులు తమ కుమారులను కూడా సాగు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ఈ సందర్భంగా నడికూడ గ్రామస్తులు గ్రామం లో బ్యాంకు బ్రాంచ్ లేదా ఏటిఎం ఏర్పాటు చేయాలని ఆర్ ఎం కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐదుగురు రైతులను సన్మానించారు. మూడు మహిళా సంఘాలకు లోన్ మంజూరు చెక్ లను ఆర్ ఎం అందించారు. ఈ కార్యక్రమంలో ఎ పి ఎం రమా దేవి, వరంగల్ చీఫ్ మేనేజర్ త్రివేణి, పరకాల బ్రాంచి మేనేజర్ సతీష్, . గ్రామ పెద్దలు చేరాలు, మలహాల్ రావు, రమేష్ పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షా ని మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి



కాజీపేట డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని బాపూజీ నగర్ దక్షిణ మధ్య రైల్వే విశ్రాంత ఉద్యోగుల సమక్షంలో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు, పసునూరి మనోహర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి వేశారు, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి మాట్లాడుతూ నిండు పార్లమెంట్ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించే పద్ధతిలో కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడినందుకు గాను మంత్రి పదవి నుండి తక్షణమే భర్తరఫ్ చేయాలని ఇమ్మానియేల్ డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశానికి అందించిన మహనీయుడు, మహానుభావుడిని నిండు పార్లమెంట్ సభలో అవమానించే విధంగా మాట్లాడటం అమిత్ షా కు తగదు అని, అంబేద్కర్ పెట్టిన భిక్షం వల్లనే ఈరోజు ఎంపీగా గెలిచి గత పది సంవత్సరాలుగా మంత్రి పదవి హోదాలు ఉంటున్నాడని, అమిత్ షా రాజ్యాంగం గురించి తెలియని వ్యక్తి కాదు. అని, అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారానే ఎన్నికల్లో గెలిచి మంత్రి పదవిని అనుభవిస్తున్న అమిత్ షా ఇలా మాట్లాడడం తీవ్రంగా ఖండిస్తున్నామని, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకు వెళ్ళటం లో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్ర ప్రభుత్వము మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయుట కొరకే అంబేద్కర్ ని అవమానిస్తూ రాజ్యాంగాన్ని కాలరాయాలని ప్రయత్నిస్తున్నదని, వెంటనే అమిత్ షా ని రాష్ట్రపతి మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ ఈ సందర్భంగా రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేనియెడల అమిత్ షా దిష్టిబొమ్మ ను రాష్ట్రవ్యాప్తంగా దహనం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సి అగ్రవర్ణ అగ్రవర్ణ పెద్దలు పాల్గొని అంబేద్కర్ కి నివాళులు అర్పిస్తూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రాజారావు యాదగిరి, మల్లేష్, మాధవరెడ్డి, ధనరాజ్, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు బొడ్డు దేవయ్య, బట్టు దామోదర్, కొండ తిరుపతి, రామగిరి శ్రీనివాస్, బొబ్బిలి రవి, శివాజీ, నరేందర్, సామ్యూల్, మోహన్ రావు, పి మల్లయ్య, పులిమేర గోపి, నాగరాజు తదితరులు హాజరయ్యారు.

### మల్టీ పర్పస్ వర్కర్ కుటుంబానికి పరామర్శ

### మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి



పరకాల డిసెంబర్ 21 మేజర్ న్యూస్: నడి కూడ నర్సక్క పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ కోడెపాక రాజయ్య కుటుంబ సభ్యులను కలిసి శనివారం మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి పరామర్శించారు. అంత్యక్రియల కోసం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెల్లించాల్సిన పదివేల రూపాయల నగదును రాజయ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, మల్టీపర్పస్ వర్కర్ల సంఘం నడికుడ మండలాధ్యక్షుడు రామన్న,ప్రధాన కార్యదర్శి మామిండ్ల రమేష్, కారోబార్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

### డిసెంబర్ 22న ఉద్యోగ ఉపాధ్యాయుల కాకతీ కథనభేరి : సిపిఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కందుల జీవన్ కుమార్




కాజీపేట డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని మీడియా పాయింట్ లో ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కందుల జీవన్ కుమార్ మాట్లాడుతూ 2024 డిసెంబర్ 22వ తారీకు ఆదివారం సాయంత్రం మూడు గంటలకు ఇస్లామియా కాలేజీ గ్రౌండ్స్ లో ఉద్యోగ ఉపాధ్యాయులతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని నూతనంగా తీసుకొస్తున్న మరో యుపిఎస్ విధానాన్ని తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులు కదలి రావాల్సిందిగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు కందుల జీవన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగమూర్తి, బుచ్చన్న బహిరంగ సభకు హాజరవుతారు అని అన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యుపిఎస్ విధానంను ఆమోదం తెలిపిందని, ఏప్రిల్ 1. 2025 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ రేపు ఆదివారం 22న ఉద్యోగ ఉపాధ్యాయులతో వరంగల్ జిల్లా కేంద్రంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ఏకీకృత పెన్షన్ విధానం అనేది కేవలం ఉద్యోగులను మోసగించి కార్పోరేట్ల కడుపు నింపడానికి వచ్చిందే తప్ప, ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని, దీన్ని తీవ్రంగా ప్రతిఘటించవలసిన సమయం ఆసన్నమైందని జీవన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు ఉద్యోగ ఉపాధ్యాయులు అందరు హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు కొంపల్లి రవీందర్ రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులు కాకాని లక్ష్మణమూర్తి, రాష్ట్ర మరియు జిల్లా నాయకులు అఫ్జల్, కొండ శ్రీనివాస్, రాజేందర్, శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రాండ్ గా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు





**- బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన బిఆర్ఎస్ శ్రేణులు**

**- ఇల్లంతకుంట దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కౌశిక్ రెడ్డి వీరాభిమానులు మాట్ల దినేష్, చాతాల రంజిత్**

కమలాపూర్ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య :- హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలోని బస్ స్టాండ్ కూడలిలో బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన కౌశిక్ రెడ్డి వీరాభిమానులు మాట్ల దినేష్, చాతాల రంజిత్ లు ఇల్లంతకుంట దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్పందన అనాధాశ్రమంలో పిల్లలకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి దీవెనలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి కోసం ముందుకెళ్లాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి యువతరానికి అవకాశం ఇచ్చి ఆదర్శంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మాట్ల వెంకటేశ్వర్లు, పుల్ల శ్రీనివాస్, మురళి,దుర్వేశ్, మాట్ల శ్రీధర్, మాట్ల రాజు, ఆకినపల్లి ప్రశాంత్, మాట్ల ప్రసాద్, మాట్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



హనుమకొండ డిసెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య) హనుమకొండ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖధికారి కార్యాలయం లో ప్రీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ ఎ అప్పయ్య క్రిస్టమస్ కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ చేసి,ప్రతి ఒక్కరూ స్నేహ భావం తో మెలగాలని, ప్రశాంతత సేవా గుణం అలవర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మదన్ మోహన్ రావు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ హిమ బిందు, డాక్టర్ నాగ రాజు, డాక్టర్ ఇఫ్తాధర్ అహ్మద్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, ఎస్ ఓ ప్రసన్న కుమార్, సూపరింటెండెంట్ వేణు, రాంచందర్, సుప్రియ, కమలాకర్, జ్యోతి, సుదర్శన్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోటార్లకు కెపాసిటర్లు వినియోగిస్తే విద్యుత్అదా అవుతుంది




**విద్యుత్ డిఈఈ విజయ్**

కేసముద్రం,డిసెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య):వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు వినియోగిస్తే విద్యుత్ వాడకం ఆదా అవుతుందని విద్యుత్ శాఖ డిఈఈ విజయ్ అన్నారు. కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో వ్యవసాయ భూముల్లో శనివారం విద్యుత్ శాఖ డిఈఈ విజయ్ ఆధ్వర్యంలోపొలంబాట,విద్యుత్ వినియోగ దారుల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా రైతులతో కలిసి వ్యవసాయ బావులకు అమర్చిన విద్యుత్ మోటార్లను పరిశీలించారు. కెపాసిటర్లు వాడడం వలన విద్యుత్ ఆదా అయ్యే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి రైతులకు చూపించారు. ఆటో మెటిక్ స్టార్టర్ వాడడం వలన విద్యుత్ నియంత్రణ పాడయ్యే ప్రమాదం ఉందని తెలియ చేశారు.విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నాణ్యమైన తీగలు వాడడం, ఇంట్లో, బావుల దగ్గర ఎర్డింగ్ చేయడం, రేకుల షెడ్ పై నుండి తీగలని తీసుకొని వెలితే పీవీసీ పైప్స్ నీ వాడాలని కోరారు.విద్యుత్ సమస్యలు ఉంటే సంప్రదించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,రావుల మురళి, రైతులు,విద్యుత్ శాఖ కేసముద్రం ఏఈ రాజు, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీను, లైన్మెన్ ఆవుల శ్రీనివాస్, లైన్మేన్ యశ్వంత్ తోపాటు ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## నడికూడ వాసికి లైబ్రరీ సైన్స్ లో డాక్టరేట్

## రమేష్ కు పలువురు అభినందనలు



పరకాల రూరల్ డిసెంబర్ 21 మేజర్ న్యూస్:నడికుడ గ్రామానికి చెందిన ఎలగందుల రమేష్ కి కుప్పం ద్రవిడియన్ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది.గ్రంథాలయ శాస్త్రంలో " క్వాలిటీ ఆఫ్ వర్క్ లైఫ్ లైబ్రరీ ప్రొఫెషనల్ ఇన్ సెలెక్టెడ్ అటానమస్ ఇంజనీరింగ్ కాలేజ్ లైబ్రరీస్ ఇన్ హైదరాబాద్ రీజియన్" అనే అంశంపై డాక్టర్ ఎం. అంజయ్య పర్యవేక్షణలో చేసిన పి హెచ్ డి పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది.లైబ్రేరియన్ గా 25 సంవత్సరాల అనుభవం గల రమేష్ ప్రస్తుతము హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కళాశాలలో గ్రంథ పాలకునిగా పనిచేస్తున్నాడు గత 25 సంవత్సరాలలో పలు జాతీయ అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని పలు ప్రశంస పత్రాలను అందుకున్నారు.గ్రంథాలయ శాస్త్రానికి చేసిన సేవకు గాను ఇటీవల మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ ద్వారా ఉత్తమ గ్రంథపాలకునిగా అవార్డు అందుకున్నారు. డాక్టరేట్ పట్టా పొందిన రమేష్ నడికుడ గ్రామంలో ఎస్ఎస్సి వరకు విద్యను అభ్యసించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో డిగ్రీ మరియు పీజి పూర్తిచేశారు. గ్రామస్తులు బంధుమిత్రులు రమేష్ ను అభినందించారు.

## కల్వల హైస్కూల్లో జిల్లాస్థాయి నెట్ బాల్ పోటీలు



కేసముద్రం,డిసెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య):నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేసముద్రం మండలం కల్వల జడ్పీ హైస్కూల్లో శనివారం జిల్లాస్థాయి సీఎం కప్ నెట్ బాల్ సీనియర్స్ ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలను డిసెంబర్ 31 నుంచి జనవరి 1, 2 తేదీల్లో మహబూబ్ నగర్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,మండల తహసీల్దార్ దామోదర్, డివైఎస్ ఓ జ్యోతి, ఎంపీడీవో క్రాంతి, ఎస్ఐ మురళీధర్ రాజ్, హెచ్ఎం బండారు నరేందర్, నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేం వాసుదేవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మ సురేష్, ఒలంపిక్స్ జిల్లా పరిశీలకులు చెడిపల్లి ఐలయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు రావుల మురళి,దామెరకొండ ప్రవీణ్ కుమార్, పెరుమాండ్ల ఎల్లా గౌడ్, చెడిపల్లి ఎలేందర్, పిచ్చయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కళ్లెం వీరారెడ్డి, సింగారపు ఉపేందర్ తో పాటు వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి



గూడూరు డిసెంబర్ 21 మేజర్ న్యూస్( సూర్య): మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన తెలంగాణ సాయుధ రైతంగా పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని కురుమ సంఘం మానుకోట జిల్లా అధ్యక్షుడు చీర అశోక్ అన్నారు శనివారం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు(సోమవారం) దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ జరపబడుతుంది జిల్లాలోని కురుమ కులస్తులు మాత్రమే కాకుండా విద్యావంతులు మేధావులు మిగతా కుల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ విగ్రహావిష్కరణకు గ్రామీణ అభివృద్ధి శాఖ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మానుకోట శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్ జాతీయ ఎస్టి కమిషనర్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ప్రొఫెసర్ కంచ ఐలయ్య విమలక్క పాశం యాదగిరి హాజరవుతున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో చీర బిక్షపతి చిట్టివెంకన్న మండల ఉపేందర్ కుండే కిషన్ కోరే పాపయ్య రవికుమార్ మండల శ్రీనివాస్ కోరే అనిల్ కోరే దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కార్మికుల కు ప్రాధాన్యత ఇవ్వాలి

### వేములకొండ సంపత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ ఇంచార్జీ



వరంగల్ ప్రతినిధి డిసెంబర్21 మేజర్ న్యూస్(సూర్య)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల జాబిత లో భవన నిర్మాణ రంగాల కార్మికుల కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బిఎన్అర్ కేఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ జిల్లా ఇంచార్జీ వేములకొండ సంపత్ కాంగ్రేస్ ప్రభుత్వాన్ని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం మొదటి ప్రాధాన్యత లో అవకాశం ఇస్తున్న వారిలో రేషన్ కార్డు దారులు,స్థలాలు కల్గిన పేదలు,ఒంటరి మహిళలు, ఎస్సి,ఎస్టి లతో పాటు భవన నిర్మాణ కార్మికుల కు కూడ మొదటి ప్రాధాన్యత లో అవకాశం కల్పించాలని వేములకొండ సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కూలీలుగా ఉన్న ఎంతో మంది కార్మికుల కు సొంత ఇండ్లు లేవని అన్నారు. ఇండ్లు కట్టే కార్మికుల కు ఇండ్లు లేకపోవడం మా నిర్మాణ కార్మికుల ధౌరుభాగ్యం అన్నారు.రోజు ఉప్పరి కూలీ చేసుకుంటున్న కార్మికులకు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం తో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. అలాగే ఉప్పరి కూలీలకు సొంత ఇల్లు లేకపోవడం వలన అద్దె ఇంట్లో కిరాయి ఉంటున్న కూలీలకు ఇంటి అద్దె కూడ పెద్ద సమస్య గా మారింది అన్నారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కూలీల వలన కూడ పని దొరకక ఇబ్బందులకు గురి అవుతున్నామన్నారు.కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథం తో భవన నిర్మాణ కూలీలకు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో మొదటి ప్రాధాన్యత ఇచ్చి తెలంగాణ కాంగ్రేస్ ప్రభుత్వం నిర్మాణ కార్మికుల ను వారి కుటుంబాలను ఆదుకోవాలని సంపత్ కోరారు.

# నేడు ఎంఎల్ఏ చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రేగొండ, డిసెంబర్ 21,మేజర్ న్యూస్ (సూర్య):మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని రైతువేదిక లో ఆదివారం రేగొండ మండలానికి చెందిన 40 మంది బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణి చేయనున్నారు. ఈ పంపిణీ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై బాధితులకు చెక్కులు అందజేయనున్నారు.

# టిజీవో రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాలో నలుగురికి స్థానం

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య:రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి వరంగల్ నుండి నలుగురు గెజిటెడ్ అధికారులకు కార్యవర్గ సభ్యులుగా అవకాశం దక్కింది. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం హైదరాబాద్ నాంపల్లి టీజీవో భవన్ లో జరిగింది. సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నలుగురు గెజిటెడ్ అధికారులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్%ు%బి శాఖకు చెందిన డివై ఈ కిరణ్ కుమార్ గౌడ్, పబ్లిసిటీ సెక్రటరీగా ఇంటర్మీడియెట్ విద్య ప్రిన్సిపాల్ ఆస్నాల శ్రీనివాస్, ఆఫీస్ సెక్రటరీగా ఐ%ు%ఆర్ శాఖకు చెందిన కిరణ్మయి, కల్చరల్ సెక్రటరీగా మెడికల్%ు% హెల్త్ శాఖకు చెందిన కోల రాజేష్ కుమార్ లు ఎన్నిక కాబడ్డారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు టీజీవో సంఘ బలోపేతానికి కృషిచేయాలని రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు తెలిపారు. ఎన్నికైన ప్రతి కార్యవర్గ సభ్యునికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు డి.మురలీధర్ రెడ్డి,



హనుమకొండ జిల్లా డాక్టర్ ప్రవీణ్ కుమార్, వరంగల్ జిల్లా కార్యదర్శి ఫణి కుమార్, ఈగ వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి తదితర నాయకులు అభినందనలు తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ మోహన్ రావుకి నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చర్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో భారత న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు





### ముఖ్యఅతిథిగా హాజరైన పరకాల మున్సిఫ్ కోర్టు జడ్జి శాలిని లింగం

### గత పదవ తరగతి టాపర్ విద్యార్థికి ఘన సన్మానం

పరకాల రూరల్ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ నడికుడ మండలం చర్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల యందు భారత న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మున్సిఫ్ కోర్టు జడ్జి శాలిని లింగం. మరియు పరకాల న్యాయవాదులు పాల్గొన్నారు. గత విద్యా సం" లో 10వ తరగతి అత్యధిక మార్కులు సాధించిన శీలం రామ్ చరణ్ కి ఎమ్ ఎన్.ఆర్ ఫౌండేషన్ గట్ల విజయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పురస్కార్ అందజేస్తూ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి శాలిని లింగం మాట్లాడుతూ పిల్లలు చక్కని క్రమశిక్షణతో పాటు క్రమ పద్ధతి ప్రకారం చదువుకుంటూ ఉన్నత శిఖరానికి ఎదగాలని దూర అలవాట్లకు చెడు వ్యసనాలకు లోను కావద్దని సెల్ ఫోన్ వాడటానికి దూరంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం మందాడి నరసింహారెడ్డి ట్రస్ట్ తరఫున గత సంవత్సరం పదో తరగతి అత్యధిక మార్కులు సాధించిన రామ్ చరణ్ కి మందాడి నరసింహారెడ్డి ఫౌండేషన్ తరపున 5,9 హైకోర్టు న్యాయవాది గట్ల విజయపాల్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు జనార్ధన్. బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భద్రయ్య. శ్రావణ్ కుమార్. ఏజీపీ శంకర్. న్యాయవాదులు శ్రీనివాస్. రాజమౌళి. స్వామి .నరేష్ రెడ్డి. ప్రవీణ్ కుమార్. మరియు చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి. పరకాల ఎస్ఐ శివకృష్ణ. సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణ రెడ్డి. సాంబయ్య. ఆదిరెడ్డి . పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామ స్మరణతో మారుమోగిన ఆరెపల్లి



శాయంపేట, డిసెంబర్ 21,( సూర్య న్యూస్) : మండలంలోని ఆరేపల్లి గ్రామంలో శనివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ మాజీ ఉపసర్పంచ్ దుర్గాల రాజు, బాబు రావుల ఇంట్లో మహా పడిపూజను హరిహర క్షేత్ర ప్రధాన అర్చకులు పద్మనాభ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించినారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో వినాయకుడు, లక్ష్మీదేవి, అయ్యప్ప స్వామిల పటాలను అలంకరించి అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతాలతో, వివిధ రకాల పూలతో అభిషేకము నిర్వహించారు. పూజలో భాగంగా ఆర్కెస్ట్రా వారు పాడిన భజనలతో గ్రామమంతా అయ్యప్ప పాటలతో మార్మోగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ గురు స్వామి సామల బిక్షపతి, జిన్నా శ్రీనివాస్ రెడ్డి, తిప్పారపు ప్రభాకర్,మోర్తాల రాజేశ్వరరావు,హరీష్, కందగట్ల రమేష్,బొల్లపల్లి సదానందం,గట్టు కిషన్,మార్త సుమన్,గోరంట్ల ప్రశాంత్, బాసని మల్లికార్జున్,బాలకృష్ణ, తిప్పారపు రాజు,రవీంద్ర చారి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ బూత్ కమిటీ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

### - బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కాసాని సత్యనారాయణ యాదవ్



దేవరుప్పుల డిసెంబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామాలలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కాసాని సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బంజర గ్రామం నుండి గుగులోతు కృష్ణ చౌడూరు ఇనుముల యాకన్న కోలుకొండ పన్నీరు రాజు చిలుకూరి సురేష్ చింతబాయి తండా కునుసోత్ శ్రీను నీర్మాల కొత్త సత్తిరెడ్డి బ్రహ్మచారి లను ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశలో క్రియాశీలకంగా పనిచేయాలని పార్టీని బలోపేతం చేయాలని కార్యవర్గ సభ్యులకు నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీ సభ్యులకు తెలియజేశారు. దేశంలో కానీ రాష్ట్రంలో కానీ వేరే పార్టీలో ఇటువంటి విధానం ఉండదని ఒక భారతీయ జనతా పార్టీలోనే ఈ విధానం అమలులో ఉంటుందని మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి బూత్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రిటర్నింగ్ అధికారి మొడపెల్లి సోమన్న జిల్లా నాయకులు భాగాల నవీన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నరసింహా చారి పెద్దగోని రాజు నరేందర్ ధరావత్ వెంకటేష్ మాలోతు నితిన్ ధారావత్ మధ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి



కేసముద్రం,డిసెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు తమ లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి అన్నారు. కేసముద్రం మండలం కల్వల గ్రామంలో ని మోడల్ స్కూల్ లో శనివారం తల్లిదండ్రులు పిల్లల సమావేశం ప్రిన్సిపాల్ నవీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ మురళిధర్ రాజ్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని అన్నారు. పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేసముద్రం సొసైటీ వైస్ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాఠశాలలో ఒకటి నుంచి ఐదు వరకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం జరిగిందని, అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఇంగ్లీష్ మీడియం ఆరు నుండి ఇంటర్మీడియట్ వరకు మోడల్ స్కూల్ పేరుతో ప్రతి మండల కేంద్రంలో పేద బడుగు బలహీన వర్గాల పిల్లల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పిల్లలందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కొని శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ప్రాముఖ్యత ఇస్తుంది కాబట్టి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి అర్థమయ్యేలా బోధన చేస్తూ వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ టెన్త్ లో టెన్ బై టెన్ వచ్చే విధంగా బోధన చేస్తూ వెనుకబడ్డ పిల్లలను దృష్టిలో పెట్టుకొని వారిని సైతం ఉన్నతులుగా తీర్చిదిద్దాలని అంబటి మహేందర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి గంట అశోక్ రెడ్డి,గండి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ఊకంటి యాకూబ్ రెడ్డి,కొంతం శ్రీనివాస్,లింగాల పిచ్చయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంజీఎం కూడలిలో ఏఎన్ఎంల రాస్తారోకో

### రాత పరీక్ష వాయిదా వేయకుంటే నిరవధిక సమ్మె చేస్తాం

### యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద నాయక్



వరంగల్ ప్రతినిధి డిసెంబర్21 మేజర్ న్యూస్(సూర్య)వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు,ఈ.సీ.ఎ ఎన్. ఎంలు,అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ.ఎన్.ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు,హెచ్.ఆర్డి ఏఎన్ఎంలు ఇతర అన్ని రకాల ఏ.ఎన్.ఎంలను రాత పరీక్ష లేకుండ యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ లోని ఎంజీఎం కూడలిలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎంజీఎం కూడలిలో తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత,తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎంలు 25 సంవత్సరాల నుండి రెగ్యులర్ కాకుండ,కనీస వేతనాలు అందక, ఇతర చట్టబద్ధ సౌకర్యాలు పొందకుండ దుర్భర జీవితాలను గడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారిన వీరి బ్రతుకులు మారకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు,గత 25 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు,నిరవధిక సమ్మెలు చేసిన ప్రభుత్వాలు నేటికీ రెగ్యులర్ చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ ప్రభుత్వాలు మా జీవితాలు పట్టించుకోక పోవడం వలనే రోడ్ ఎక్కవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన చెందారు. కాంట్రాక్టు ఏఎన్ఎం అందరు గతంలో రాత పరీక్ష రాసి మెరిట్ ప్రాతిపదికన రూల్ ఆఫ్ రిజర్వేషన్,రోస్టర్ పద్ధతిలో నియమించబడి 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి మళ్లీ రాత పరీక్ష రాయాలని చెప్పడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం వెంటనే పునరాలోచించి రాత పరీక్షను వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు గతంలో సమ్మె చేసిన సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పడిందని,ఆ కమిటీ ఎటూ తేల్చకుండనే ఈ నెల 29న రాత పరీక్ష తేదీని ప్రకటించడం వలన రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో పనిచేస్తున్న 6,500 మంది ఎఎన్ఎం లు నిరవధిక దీక్షలు,నిరసన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం సానుభూతితో ఆలోచించి వెంటనే రాత పరీక్షను తాత్కాలికంగానైనా వాయిదా వేసి ఏఎన్ఎంలతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు నర్మదా,సరోజ,చంద్రకళ,ప్రభావతి, సాంబలక్ష్మి,మంజుల,పుష్పలత,విజయ,కవిత,భాగ్యలక్ష్మి,అనిత, రోజి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు





నర్సంపేట,డిసెంబరు 21, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న క్రిస్మస్ ఫీస్ట్ 2024 లో భాగంగా శనివారం నర్సంపేట పట్టణం లోని సిటిజెన్స్ క్లబ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను స్మరించుకొని, కేక్ కట్ చేయడం జరిగింది. విశ్వాసులకు భోజనము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికిఅడిషనల్ కలెక్టర్ జి. సంధ్య రాణి,మండల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, ఆర్..డి.వో. నర్సంపేట ఉమారాణి, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, టి. రమేష్ , తహసిల్దార్, నర్సంపేట్ విశ్వ ప్రసాద్, నర్సంపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మునిసిపల్ కౌన్సిలర్లు, డివిజన్ చర్చి పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ మెట్టు రామలింగేశ్వర దివ్య క్షేత్రంలో లో అయ్యప్ప మాలధారుల ఇరుముడి పూజలు



కాజీపేట డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలం మడికొండ గ్రామంలో గల స్వయంభు శ్రీ మెట్టు రామలింగేశ్వర ఆలయంలో శనివారం 41 రోజులపాటు అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న మాలధారుకు గురుస్వాములు ఇరుముడి కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వాములు అందరూ శబరిమళ యాత్రకు పయనమయ్యారు. 41 రోజులపాటు అనగా మండలం పాటు దీక్షలు చేసి శబరిమళ అయ్యప్ప స్వామి దివ్య క్షేత్రానికి బయల్దేరిన దండకం సతీష్ కుమార్ గురు స్వామి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మేము అందరమూ స్వయంభు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయం నుండి ఇరుముడితో వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకుని శబరిమళ యాత్రను విజయవంతంగా ముగించుకుని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి శ్రీను, దండిగం సతీష్ కుమార్, వరుస యాకయ్య, శివశంకర్ పల్లపు నర్సింగ్, వల్ల కుమారస్వామి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లను మరమ్మతులు చేసిప్రమాదలను అరికట్టండి

### ప్రజల ప్రాణాలను కాపాడండి

### తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు

### పూనేం సందీప్ కుమార్

కొత్తగూడ, డిసెంబర్ 21 (మేజర్ న్యూస్ (సూర్య)ఉమ్మడి కొత్తగూడమండలంలో ఉన్న ఆదివాసీలు ఇతర ప్రజలు వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉన్నత అధికారులు నిత్యం ఏదో ఒక



అవసరాల నివింత్యం నర్సంపేట వరంగల్,హన్మకొండ,మహబూబాబాద్ లాంటి ప్రాంతాలకు నిత్యం ప్రయాణం చేస్తూ ఉంటారు.అటు నర్సంపేట పేట నుండి ఇటు ఇల్లందు మహబూబాబాద్-భూపతి పేట,గుంజేడు మీదుగా కొత్తగూడ, గంగారం మీదుగా నిత్యం ఈ మార్గంలో ప్రజలు ప్రయాణం చేస్తూనే ఉంటారు ఇటీవల వరుస ప్రమాదాలు ఎక్కువగా జరుగుతు ఉన్నాయని . కొందరు గాయలతో బయట పడుతున్నారని కొందరు ప్రాణాలు కూడా విడుస్తున్నారు కావున ప్రభుత్వం చొరవ తీసుకొని నర్సంపేట, కొత్తగూడ, గంగారం, అలాగే భూపతి పేట, కొత్తగూడ,గంగారం ఈ మార్గంలో ఉన్న రోడ్డులను మరమత్తులు చేసి ప్రభుత్వం ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రమాదాలను అరికట్టాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ డిమాండ్ చేశారు.

## మన అగ్రిటెక్ లో వైభవంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

### అయ్యప్ప నామస్మరణ తో మారు మోగిన ఎనమాముల పరీవాహక ప్రాంతం

### మన అగ్రిటెక్ కు పెద్ద ఎత్తున తరలి వచ్చిన అయ్యప్ప స్వాములు, భక్తులు

### అయ్యప్ప స్వామి పాటల తో,భజనల తో విభిన్న వాయిద్యాల తో అయ్యప్పస్వామిని కొలిచిన భక్తులు

### ఆ అయ్యప్ప స్వామి అనుగ్రహం తో యావత్తు రైతాంగం,ప్రజలు సుఖసంతోషాల తో వర్ధిల్లాలని ఆకాంక్షించిన అధినేత పాషికంటి రమేష్



వరంగల్ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య)ఆసియా ఖండం లోనే రెండవ అతిపెద్ద గ్రేన్ మార్కెట్ అయిన ఎనమాముల మార్కెట్ శనివారం అయ్యప్ప నామస్మరణ తో మారుమోగింది ఎనమాముల మార్కెట్ లోని అపరాల యార్డ్ లో ఆధునిక వ్యవసాయ పరికరాలతో నెలకొల్పబడిన మన అగ్రిటెక్ సంస్థ వ్యవస్థాపకులు పాషికంటి నాగజ్యోతి రమేష్ దంపతుల ఆద్వర్యం లోహయిన అగ్రిటెక్ లో ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమం కన్నులపండుగగా జరిగింది. ఈ సందర్భంగా అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ అయ్యప్ప స్వామి వారిని పేటతుళ్ళి చేసుకుంటూ స్వామి వారి స్వగృహానికి తీసుకొచ్చారు.అయ్యప్ప సన్నిదిలో భక్తి శ్రద్ధల తో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు.ఈ సందర్భంగా అయ్యప్ప నామ స్మరణలో సుమారు వెయ్యి మంది భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. అయ్యప్ప స్వాముల శరణు ఘోష తో ఆ ప్రాంతమంతా మారుమోగింది.గురుస్వాములు శ్రీ రాం శర్మ తో పాటు పలువురు గురు స్వాముల సమక్షంలో మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ వారి సిబ్బంది మునుకుట్ల సందీప్, ఉపేందర్ స్వాములు, మాలదరణ చేసిన అయ్యప్పలు అత్యంత నిష్ఠ తో ఆ అయ్యప్ప స్వామికి పంచామృతాలు,పండ్లు, పూలతో అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, ప్రజలు,సిబ్బంది,భక్తులు భక్తి పారవశ్యంలో తరించిపోయారు. తదనంతరం అయ్యప్ప స్వాముల బీక్ష,ప్రజలకు అన్న సంతర్పణం గావించారు.అయ్యప్ప స్వామి అనుగ్రహంతో రైతులు,ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,పాడి పంటలు సమృద్ధిగా పొందాలని, ఇలాగే తనకు రైతులకు సేవ చేసే అవకాశం అయ్యప్ప స్వామి కల్పించాలని, మన అగ్రిటెక్ అధినేత రమేష్ ఆ అయ్యప్పను వేడుకున్నామన్నారు. తన ఆహ్వానం మేరకు అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవానికి చీఫ్ గెస్ట్ లుగా వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ఎనమాముల మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల ఈ కార్యక్రమ%శీ%ను విజయవంతాని కి కృషి చేసిన గురుస్వాములు, అయ్యప్ప స్వాములకు, అయ్యప్ప భక్తులకు పాషికంటి రమేష్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## తోటి మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

### చింత శ్రీకాంత్ చిత్రపటానికి

### నివాళులు కుటుంబానికి ఆర్థిక సహాయం



దేవరుప్పుల డిసెంబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య):స్నేహమంటే సుఖ సంతోషాలతో పాటు కష్టాల్లో కూడా మేమున్నామని భరోసా కల్పించడమే స్నేహానికి నిర్వచనమని నిరూపించారు. దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన తమ చిన్ననాటి మిత్రుడు చింత శ్రీకాంత్ ఇటీవల ప్రమాదంలో మరణించగా శనివారం శ్రీకాంత్ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకొని చిన్ననాటి మిత్రులందరు కలిసి వారి కుటుంబానికి 28,500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో చింత అనిల్ జోగు నవీన్ అనిల్ ప్రవీణ్ జలగం నరేష్ ఉప్పుల మల్లేష్ ఉమేష్ ఇటుకల సతీష్ చింత మహేష్ ప్రశాంత్ ఉప్పుల సామ్రాట్ చింత ప్రశాంత్ జోగు నరేష్ ఉప్పుల మధు జోగు సూర్య ప్రకాష్ చింత శివ ప్రదీప్ గణేష్ జోగు ప్రవీణ్ ఉప్పుల మహేష్ సిద్దు జోగు విజయకాంత్ చీటూరి రాజుకుమార్ చింత సాగర్ కందుకూరి సాయికుమార్ చింత పవన్ బాకి ముకేష్ చింత సాయి జోగు అజయ్ చింత రామ్చరణ్ మిగతా మిత్రులు కూడా ఉన్నారు.

# బాలాజీ విద్యాసంస్థల్లో పట్టభద్రుల దినోత్సవం






నర్సంపేట, డిసెంబరు 21,మేజర్ న్యూస్ (సూర్య):లక్నెపెల్లి శివారులోని బాలాజీ విద్యాసంస్థల్లో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ జి. రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బాలాజీ విద్యా సంస్థల్లో వివిధ విభాగాల్లో 2020 నుండి 2024 పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీ పట్టాను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్ గా నర్సంపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజీ సూపరిండెంట్ డాక్టర్ బి. కిషన్, చీఫ్ గెస్ట్ గా టాస్క్ సి.ఈ.ఓ శ్రీకాంత్ సిన్హా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. కిషన్ మాట్లాడుతూ. విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించినప్పుడే తల్లిదండ్రుల కలలను నిజం చేసిన వారవుతారని అన్నారు తద్వారా సమాజానికి ఉపయోగపడే గొప్ప వారిగా పేరు తెచ్చుకోగలరు అని అన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ. ఐటి పరిశ్రమల్లో వస్తున్న నిరంతర మార్పులు, కృత్రిమ సుదా గురించి అధ్యాయానం చేయాలన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు నిష్టాతులుగా తీర్చిదిద్దడంలో టాస్క్ ఎప్పుడు ముందంజలో ఉంటుందన్నారు.కళాశాల చైర్మన్ డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. ఈ 21వ సంవత్సర ప్రయాణంలో ఎంతోమంది విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో బాలాజీ విద్యాసంస్థలు ఎప్పుడు ముందు వరుసలో ఉంటాయన్నారు. తమకు తోడ్పాటు అందిస్తున్న టాస్క్ ఈడియు నెట్ సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదురైన తమ లక్ష్య సాధన మరువకూడదు అని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఆనంతరం 2024 సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేశారు. వివిధ విభాగాల్లో మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు బంగారు, వెండి పథకాలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్. వి. నారాయణ, కళాశాల ఏ.ఓ ఎస్. సురేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్. ఫణీంద్ర , సహాయ సమన్వయకర్త జె. చైతన్య వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన డిఆర్డిఓ పిడి మేన శీను





ధర్మసాగర్ డిసెంబర్ 21 (మేజర్ న్యూస్) ఇందిరమ్మ ఇళ్ళ సర్వే పనితీరును డిఆర్డిఓ పిడి మేన శీను శనివారం పరిశీలించారు. ధర్మసాగర్ మండలం ఎలుకుర్తి గ్రామంలో అని మేటర్ లు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను ఆయన పరిశీలించారు. మొబైల్ యాప్ ద్వారా సర్వేపనులను పిడి ఆకస్మికంగా తనిఖీ చేయడం పాటు నర్సరీ పనులను సైతం ఆయన పరిశీలించారు. పిడి మేన శ్రీను వెంట ఎంపీడీవో అనిల్ కుమార్ ఏపీ ఓ సంపత్, పంచాయతీ కార్యదర్శి భీమరాజు, ఏ మధుకర్, కరుణాకర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగాఅయ్యప్ప మహా పడిపూజ





### కన్నులపండుగసాగిననగారసంకీర్తన

### వివిధ వేషధారణలతో అయ్యప్పస్వాములు



నెల్లికుదురు డిసెంబర్ 21 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని రంగనాయక స్వామి దేవాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా అయ్యప్పభక్తమండలి ఆధ్వర్యంలోశ్రీ రేణికుంట్ల శివగురుస్వామి వేదమంత్రోచ్చారణలతో మహా పడిపూజనిర్వహించారు. శనివారం ఉదయంగణపతిహెూమంనిర్వహించి,అయ్యప్ప స్వాములవివిధ వేషధారణలతో,నృత్యాలతోఅయ్యప్ప స్వామికి నగర సంకీర్తనచేసిన అనంతరంవెన్నాకుల బ్రదర్స్ ఉపేందర్, శ్రీను ,సతీష్ లు మహా అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు. అయ్యప్ప స్వాముల తోపాటుగ్రామంలోని భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొనిఆతిథ్యాన్ని స్వీకరించారు. అనంతరం సాయంత్రం వేళఅయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలోమండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు,మాజీ మండల అధ్యక్షులు కడారి రమణదంపతులు కుటుంబ సమేతంగాపడిపూజ నిర్వహించారు. పడిపూజ లో భాగంగా అయ్యప్ప స్వామికిపువ్వులు, పండ్లు,పంచామృతాలతో అభిషేకాలునిర్వహించి, ఆటపాటలతో అయ్యప్ప స్వాములుసందడి చేశారు. కాగాసద్ది దాతలుగాకొత్త రజిత కొండారెడ్డిదంపతులుస్వాములకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములుభూతరాజు శ్రీను,బొమ్మ రాతి నాగన్న,సింగరం నాగేంద్రప్రసాద్,వెంకటాచారి,రాజు,శ్రీధరు,కొమురయ్య,తదితర స్వాములు భక్తులు ఉన్నారు.

## సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన టాస్క్ సి ఈ ఓ శ్రీకాంత్ సిన్హా






కాజీపేట డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్స్ మరియు నాలెడ్జ్ సహకారంతో శాప్ ఇండియా మరియు ఈడునెట్ ఫౌండేషన్ తాళ పద్మావతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ తెలంగాణ రాష్ట్రం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్యాబ్ ఏర్పాట్లుకు సుమారు 25 లక్షల విలువైన స్టేట్ ఆఫ్ ఆర్ట్స్ ఎక్యూప్మెంట్ అందించడంతోపాటు సిబ్బందికి ఉచితంగా శిక్షణను అందిస్తోంది. ఈడునెట్ ఫౌండేషన్ నుండి అప్సర్ పాషా సమక్షంలో ల్యాబ్ ను టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా ప్రారంభించడం జరిగింది. రీజనల్ మేనేజింగ్ టాస్క్ సుధీర్, రామకృష్ణ రిలేషన్షిప్ మేనేజర్ టాస్క్, మేనేజర్ టాస్క్ ఫౌండేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వేలు. డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ, చైతన్య, టి పి ఓ అజిత్ కుమార్, హెచ్ ఓ డి శిల్ప, ఈ టాస్క్ బ్రిడ్జ్ కోసం చాలా ప్రయత్నాలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలకు సిద్ధంగా ఉన్న వర్క్ ఫోర్సును సృష్టించడం రాష్ట్ర ద్వారా అందించబడిన ప్రతి సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని, మరి వారి నైపుణ్యాలను మెరుగుపరచాలని తెలంగాణను టాలెంట్ హబ్ గా మార్చాలని విద్యార్థులను కోరారు. అన్ని రకాల సహాయాన్ని అందించడం కోసం ప్రత్యక్షంగా చైర్మన్ తాళ్ల మల్లేశం మరియు మేనేజ్మెంట్ చేసిన ప్రయత్నాలను శ్రీకాంత్ సిన్హా అభినందించారు. ఈ కార్యక్రమం కాజీపేట మండలంలోని సోమిడి గ్రామ శివారులో ఉన్న తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కాలేజెస్, ఒలంపియాడ్ స్కూల్ లో జరగగా ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అమిత్ షా కు కేంద్ర హెూం మంత్రిగా ఉండే అర్హత లేదు

### అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి డిమాండ్



హన్మకొండ డిసెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం 75వ వార్షికోత్సవంపై రాజ్యసభలో జరిగిన చర్చలో అమిత్ షా అంబేద్కర్ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా ఉన్నాయనని అన్నారు. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం పై అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. ఆయన తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారని,అమిత్ షాకు కేంద్ర హెూమ్ మంత్రిగా ఉండే అర్హత లేదని, వెంటనే అమిత్ షా ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. అమిత్ షా, బిజెపి పార్టీ ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు ,ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, జిల్లా నాయకులు బోట్ల చక్రపాణి,గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, డి.తిరుపతి, ఎల్.దీప, కాడబోయిన లింగయ్య, డి.భాను నాయక్, స్టాలిన్, ఎం. రమ, కె . కుమార్, వి. రాజు, టి .మల్లేశం , ఎన్టీఆర్, యాకయ్య, ఎన్. విజేందర్, ఏ మల్లయ్య, కే.సుదర్శన తదితరులు పాల్గొన్నారు